

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

గురువారం 24 జులై 2025 పేజీలు 8


## విద్యతోనే బంగారు భవిష్యత్తు

- గ్రామాలను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం
- విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దండి
- గురువుతోనే సమాజ మార్పు
- రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి



**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్:** గ్రామాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ పాఠశాలకు వచ్చే విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమల అభివృద్ధి, మత్స్య, క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని మండల వనరుల భవనం వద్ద డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహాన్ని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును మార్చే శక్తి గురువులపై ఉందన్నారు.ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికై ప్రజా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆయన తెలిపారు.ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి రేవంత్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఎన్నో సంవత్సరాలుగా ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు లేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితులను గమనించి 25 వేలఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు చేసిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు .ఏ రాష్ట్రంలో ఇవ్వని సన్నబియ్యాన్ని ఒక్క తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే సన్న బియ్యాన్ని అందిస్తున్నా మన్నారు. పాఠశాల తెరిచినప్పు డే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులను అందించి ప్రభుత్వ విద్యను ప్రోత్సహిస్తున్నా మన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ మాదిరిగానే

మిగతా 2లో



## రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మహాలక్ష్మి పథకం దోహద పడుతోంది

- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్
- ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మహాలక్ష్మి పథకం ఎంతో దోహద పడుతోందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకంలో భాగంగా ఈ ఏడాదిన్నర కాలంలో రాష్ట్రవ్యాప్తంగా 200 కోట్ల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించడం ద్వారా 6680 కోట్ల టికెట్ చార్జీలను ఆదా చేసుకోవడం జరిగిందన్నారు. బుధవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో నిర్వహించిన మహాలక్ష్మి పథకం సంబరాల కార్యక్రమానికి కలెక్టర్, ఎమ్మెల్యే ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో అమలు జరుగుతున్న మహాలక్ష్మి పథకాన్ని ఇతర రాష్ట్రాలు కూడా అమలు చేస్తున్నాయని చెప్పారు. మన నారాయణపేట ఆర్టీసీ డిపో నుంచి ఇప్పటి వరకు 1.43 కోట్ల మంది మహిళా ప్రయాణికులు ఉచితంగా ప్రయాణించడం ద్వారా 70.87 కోట్లు ఆదా చేసుకున్నారని ఆమె తెలిపారు. డిపో మాడ్రనైజేషన్, కొత్త బస్సులు కొనుగోలు కోసం అధికారులు దృష్టి పెట్టాలని ఆమె సూచించారు. మహిళా సాధికారత కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందన్నారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి మాట్లాడుతూ ఇది పండగ రోజు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళల కోసం ప్రారంభించిన తొలి పథకం మహాలక్ష్మి పథకం అని తెలిపారు. దానితో పాటు ఆరోగ్య శ్రీ కూడా అమలు చేసిందన్నారు. మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణించిన చార్జీలను ప్రభుత్వం

మిగతా 2లో

## సమృద్ధిగా యూరియా నిల్వలు

- జిల్లాలో 3600 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను కలెక్టర్ పరిశీలన
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** జిల్లాలో ఎక్కడా యూరియా కొరత లేదు, అవసరానికి అనుగుణంగా. జిల్లాలో సమృద్ధిగా 3600 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయని ప్రతిడీలర్ ఎరువులు పురుగుమందుల స్టాక్ వివరాలు రైతులకు తెలిసేలా బోర్డు లు ఏర్పాటు చేయాలి. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు, తీసుకోవాలని ఇందిరమ్మ ఇళ్లనిర్మాణాన్ని వేగవంతం చేయాలి. భూ భారతి దరఖాస్తులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అన్నారు. బుధవారం నాగర్‌కర్నూల్ నియోజకవర్గం పరిధిలోని తాడూరు మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాంను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గోదాంలో ఉన్న యూరియా బస్తాల నిల్వను పరిశీలించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా ఎన్ని మెట్రిక్ టన్నుల యూరియా విక్రయించారని కలెక్టర్ ప్రశ్నించగా, 657 వేల మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు వారి వారి పాస్ బుక్, ఎకరాలను బట్టి ఆధార్ కార్డు ద్వారా ఈ పాస్ మిషన్ ఆన్ లైన్ పద్ధతి ప్రకారం విక్రయించినట్లు

మిగతా 2లో

## నష్టాల్లో ఉన్న ఆర్టీసీని కాపాడడంతో పాటు మహిళా సాధికారతను సాధించేందుకే
# మహాలక్ష్మి పథకం

- విడతలవారీగా ఆర్టీసీకి రూ : 6680 కోట్లు చెల్లించాం
- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి
- బస్టాండ్‌లో మహిళలను సన్మానించిన ఎమ్మెల్యే





**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** మహిళా సాధికారతతో పాటు నష్టాల్లో కూరుకుపోయిన ఆర్టీసీని లాభాల్లో తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించిందని వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు.డిసెంబర్ 9, 2023న రాష్ట్ర

మిగతా 2లో

# రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మహాలక్ష్మి పథకం దోహద పడుతోంది

(మొదటిపేజీ తరువాయి)

ఆర్టీసీకి చెల్లించిందని ఆమె స్పష్టం చేశారు. మన డిపో నుంచి బస్సుల్లో ఉచితంగా ప్రయాణించిన 1.43 కోట్ల మహిళల బస్సు ఛార్జీలను నారాయణపేట డిపోకు 70.87కోట్ల రూపాయలను ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. రూ. 70 కోట్ల ఆదాయం మన ఆర్టీసీ డిపో కు వచ్చిందని చెప్పారు. ఇదే కాకుండా జిల్లాలోని నర్వ, ఉట్కూర్, దామరగిద్ద మండలాలకు చెందిన మహిళా సంఘాలకు ప్రభుత్వం బస్సులను సబ్సిడీ పై కొనుగోలు చేసి ఇచ్చి వాటిని ఆర్టీసీ కి ఇవ్వడం ద్వారా ఆయా మహిళా సంఘాల సభ్యులకు నెలకు 69 వేల ఆదాయం వస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. మహిళల కోసం ఎంతో చేస్తున్న ప్రభుత్వానికి మహిళలు అండగా నిలవాలని ఆమె కోరారు. మహిళలు మాత్రం ఇంట్లో చెప్పకుండా బస్సులు ఎక్కి ప్రయాణించవద్దని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం ఆర్టీసీ అధికారులు బస్సుల్లో ఎక్కువసార్లు ప్రయాణించిన కొంతమంది మహిళలను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. అలాగే మహాలక్ష్మి పథకం పై ఇటీవలే పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలలో విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. చివరగా జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, ఆర్టీసీ డిపో మేనేజర్ లావణ్య, ఆర్టీసీ అధికారులు, సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## 25న వర్క్ షాప్ : కలెక్టర్ పట్నాయక్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** పెన్షన్లు,జీపీఎఫ్, పెన్షన్ అదాలత్ పై జిల్లా స్థాయి వర్క్‌షాప్ ఈ నెల 25 ఉదయం 10:30 నుండి సాయంత్రం 05:00 గంటల వరకు సమీకృత మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ కార్యాల యాల సముదాయాలలో నిర్వహించడం జరుగు తుందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్, జిల్లా స్థాయి పెన్షన్ కమిటీల ద్వారా పెండింగ్ పెన్షన్ కేసులను త్వరితగతిన పరిష్కరించ డానికి వీలుగా, జిల్లా కలెక్టర్ సమన్వయంతో ప్రతి జిల్లా ప్రధాన కార్యాలయంలో సమావేశాలు నిర్వహించా లని ప్రభుత్వం ప్రతిపాదిం చిందని తెలియజేశారు. అంతేకాకుండా, ప్రభుత్వ ఉత్తర్వులో శాఖాపరమైన అధికారుల స్పందన లేకపోవ డం లేదా నిష్క్రియాత్మకత కారణంగా ఏర్పడిన దీర్ఘకాలి క పెన్షన్ కేసుల పరిష్కారంపై దృష్టి సారించినట్లు సమాచా రం. పెన్షనర్ల ఫిర్యాదులను పరిష్కరించడం, ప్రతిపా దనలను వెంటనే సమర్పించ డంలో శాఖాపరమైన అధికారులకు మార్గనిర్దేశం చేయడం జరుగుతుందని తెలిపారు.పరిష్కార ప్రక్రియ ను వేగవంతం చేయడం, పెన్షన్ సంబంధిత వ్యాజ్యా లను తగ్గించడం దీని లక్ష్య మని చెప్పారు.దీనికి సంబంధించి తగిన పత్రికా మార్గాల ద్వారా ఈ కార్యక్ర మానికి విస్తృత ప్రచారం కల్పించాలని నారాయణపేట జిల్లా ప్రజా సంబంధాల అధికారిని ఆదేశించారు. పైన పేర్కొన్న విషయంలో ఏదైనా అలసత్వం ఉంటే దానిని తీవ్రంగా పరిగణిస్తా మని నారాయణపేట జిల్లాలోని అన్ని జిల్లా అధికారులకు సూచించారు.

## అధికారులు నిర్లక్ష్యం వీడాలి - బిజెపి పట్టణ అధ్యక్షుడు వినోద్

**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్** :నారాయణపేట పట్టణంలో కురుస్తున్న చిన్నపాటి వర్షా లకే రోడ్లు అధ్వాన్నంగా తయారైనాయని వెంటనే మరమ్మతులు చేపట్టాలనీ బిజెపి పట్టణ అధ్యక్షుడు పి.వినోద్ కుమార్ డిమాండ్ చేశారు.గత పాలకుల అవినీ తి వల్ల రోడ్లు అధ్వాన్నంగా తయారయ్యాయని విమర్శిం చారు.దానికి తోడు అధికా రులు నిర్లక్ష్యంగా వ్యవహరిం చదాంతో కనీస మరమ్మ తులకు నోచుకోక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారనీ ఆవేదనవ్యక్తంచేశారు.పట్టణంలో మిషన్ భగీరథ పైప్ లైన్ పనులు చేసి మరమ్మతు లు చేయక పోవడంతో గల్లిల్లో రోడ్లు అధ్వాన్నంగా మారి ప్రజ లు ఇబ్బందులు పడుతున్నా రన్నారు.వెంటనే పట్టణం లోని అంతర్గత రోడ్లు మర మ్మతు చేయాలని జిల్లా కలె క్టర్ దృష్టి సారించాలనీ కోరారు.

## విద్యార్థులకు నగదు బహుమతి



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండలపరిధిలోని ఇప్పటూరు ఉన్నత పాఠశాలలో 10వ, తరగతిలో పాఠశాల టాపర్స్‌గా నిలచిన నందిని, కీర్తన, అమ్రిన్ అనే విద్యార్థులకు లయన్స్ క్లబ్ పాలమూరు ఆధ్వర్యంలో ఒక్కొక్కరికి రూ.5వేలు నగదు బహుమతి అందించగా, ఎంఎంఎస్ జూనియర్ కళాశాల మహబూబ్ నగర్ ఆధ్వర్యంలో ఒక్కొక్కరికి రూ.1116నగదు బహుమతి అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, ఏపిపిసి చైర్మన్ శ్యామలమ్మ,లయన్స్ క్లబ్ పాలమూరు ప్రతినిధులు రాజ్ కుమార్, బబుల్ రెడ్డి,శ్రీహరి, విజయకుమార్,జయరాజ్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే బంగారు భవిష్యత్తు

(మొదటిపేజీ తరువాయి)

ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థులను తమ పిల్లలుగా భావించి మంచి విద్యను మంచి విద్య బోధన అందించడంతోపాటు మంచి విలువలను కూడా నేర్పాలని ఆయన సూచించారు. గురువుల తోనే సమాజం మార్పు చెందుతుందని ఆ దిశగా ప్రతి ఉపాధ్యాయుడు పనిచేయాలని ఆయన సూచించారు. ఈ ప్రజా ప్రభుత్వం మీ ప్రభుత్వం మీ సమస్యల పరిష్కారానికి అంకిత భావంతో పని చేస్తున్నామని, ఈ నియోజకవర్గ అభివృద్ధికై స్థానిక ఎమ్మెల్యే జిఎంఆర్‌తో కలిసి అన్ని విధాల సహకరిస్తామని ఆయన తెలిపారు. ఉపాధ్యాయ వృత్తికె వన్నెతెచ్చిన సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం మనందరికీ ఆదర్శనీయమని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి తెలిపారు. విద్యాభివృద్ధికి కృషిచేసిన మహనీయుడు సర్వేపల్లి రాధాకృష్ణన్ గుర్తుగా ప్రతి ఏటా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. ఈ ప్రజా ప్రభుత్వంలో విద్యాభివృద్ధికి అధిక నిధులు కేటాయిస్తూ ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. విద్యతోనే బంగారు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు సత్ప్రవర్తనతో చదువుకోవాలని ఆయన కోరారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహ ఏర్పాటుకు కృషిచేసిన ఎంఈఓ మురళీకృష్ణ ను అభినందించారు. అనంతరం ఎన్నారై ఫోరం ఆధ్వర్యంలో విద్యార్థులకు చెస్ బోర్డులను అందించారు. పాఠశాలలో మంత్రి, ఎమ్మెల్యేలు కలిసి మొక్కలు నాటారు. అంతకుముందు రాష్ట్ర మంత్రి, ఎమ్మెల్యేకు విద్యార్థులు కోలాటాలతో



ఘన స్వాగతం పలికారు. అక్కడ నుండి నేరుగా స్థానిక శ్రీ గంగాభవాని ఆలయంలో రాష్ట్ర మంత్రి శ్రీహరి, ఎమ్మెల్యే జిఎంఆర్ లు అమ్మవారికి పూజలు నిర్వహించారు. ముదిరాజులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని, ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, ఎంఈఓ మురళీకృష్ణ , వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కథలప్ప, విండో చైర్మన్ సురేందర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి, పార్టీ నాయకులు వట్టెం శివకుమార్, ఎస్ వెంకటేష్, మాజీ సర్పంచ్ వెంకటేష్, వెంకటేష్ ముదిరాజ్, గంజి బాలరాజ్, గూడూరు శేఖర్, శ్రీనివాస్ గౌడ్ ,శేఖర్ ,ప్రతాప్, సిఆర్పిలు విజయసింహ, ప్రవీణ్, లతోపాటు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సమృద్ధిగా యూరియా నిల్వలు

(మొదటిపేజీ తరువాయి)

ఇంకా మా గోడౌన్లో 37 మెట్రిక్ టన్నులు స్టాక్ ఉందని కార్యాలయ అధికారి కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లాలో యూరియా కొరత లేదని అవసరానికి తగ్గట్టుగా 3,600 మెట్రిక్ టన్నులు అదనంగా నిల్వలు ఉన్నాయని రైతులెవరు అధైర్య పడొద్దు అనికలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. జిల్లావ్యాప్తంగా 23 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, 230 ప్రైవేటు క్రిమిసంహారక మందుల విక్రయ కేంద్రాలు ఉన్నాయని, వాటిలో యూరియా నిలువల సంబంధించిన పూర్తి వివరాలను ప్రతి కొనుగోలు కేంద్రం ఆవరణలో ఉంచడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రైతులకు తమ వ్యవసాయ పంటల అవసరాల మేరకు మాత్రమే యూరియాను కొనుగోలు చేయాలని, కలెక్టర్ సూచించారు. ఎరువుల నిల్వలను, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించి, రైతులకు ఎరువులు సరైన సమయంలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. అనంతరం తాడూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ అకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని మందుల స్టోర్ రూమ్ లో పరిశీలించారు. రోగులతో మాట్లాడి వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని, ఎల్లవేళలా రోగులకు అందుబాటులో ఉండాలని డాక్టర్లు, సిబ్బందికి సూచించారు. వార్డులు, ల్యాబ్, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, సీజనల్ వ్యాధులకు సంబంధించి అన్ని మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు కలెక్టర్ సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వైద్యులను హెచ్చరించారు. తదనంతరం తాడూరు తాహసిల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ సందర్శించి భూ భారతి దరఖాస్తుల



వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. తాడూరు మండలంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో 911 దరఖాస్తులు వచ్చాయని, ఇప్పటివరకు 785 దరఖాస్తులకు నోటీసులు జారీ చేశామని, 55 దరఖా స్తులను ఆమోదించినట్లు తహసిల్దార్ జయంతి కలెక్టర్ కు వివరించారు. భూభారతి ద్వారా వచ్చిన ప్రతి దరఖాస్తును శాశ్వత పరిష్కారానికి చొరవ తీసుకోవాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. దరఖాస్తులను తిరస్కరిస్తే అందుగల అంశాలను లిఖితపూర్వకంగా అందజేయాలని కలెక్టర్ తాసిల్దారును ఆదేశించారు. అంతకుముందు కలెక్టర్ తాడూరు మండలం యాదిరెడ్డిపల్లి గ్రామంలో బొడ్డుపల్లి అనిత, గూడ్ల హనుమయ్య లబ్ధిదారుల నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను కలెక్టర్ పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని కలెక్టర్ అధికాలను ఆదేశించారు. యాదిరెడ్డిపల్లి గ్రామంలో 27 ఇందిరమ్మ ఇండ్లు మంజూర య్యాయని 24 ఇండ్లు నిర్మాణ పనులు జరుగుతున్నాయని గ్రామ పంచాయ తీ సెక్రెటరీ లక్ష్మి కలెక్టర్ కు తెలిపారు. వెంట ఎంపీడీవో ఆంజనేయులు ఉన్నారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంత్ రావు, ఏడి పూర్ణచందర్ రెడ్డి, తాహసిల్దార్ జయంతి, మండల వ్యవసాయ అధికారి సందీప్ కుమార్ ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

# మహాలక్ష్మి పథకం

(మొదటిపేజీ తరువాయి)

ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి మహాలక్ష్మి పథకం ప్రారంభించి నేటికి రాష్ట్రవ్యాప్తంగా 200 కోట్ల ప్రయాణాలు పూర్తి అయిన సందర్భంగా బుధవారం ఆర్టీసీ సంస్థ ఆధ్వర్యంలో వనపర్తి బస్ స్టేషన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మహిళలకు సన్మాన కార్యక్రమానికి వనపర్తి శాసన సభ్యులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వము తెలంగాణ సెంటిమెంట్ మీద అధికారం పొంది ఆర్టీసీని భ్రష్టు పట్టించిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఆర్టీసీకి పూర్వవైభం తీసుకురావడంతో పాటు మహిళలకు ఆత్మగౌరవం, ఆర్థిక సాధికారత సాధించేందుకు మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించి మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిందన్నారు. తద్వారా 2023 డిసెంబర్ 9 నుండి ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు 200 కోట్ల ఉచిత ప్రయాణాలు సాగించారని, ఇందుకు ప్రభుత్వం తరపున ఆర్టీసీకి రూ. 6680 కోట్లు విడతల వారిగా చెల్లించడం జరిగిందన్నారు. ఆర్టీసీకి ఆక్యుపెన్సీ పెరిగి నష్టాల్లో ఉన్న ఆర్టీసీ లాభాల బాట పట్టిందన్నారు. వనపర్తి బస్ డిపో ద్వారా 2014 నుండి 2023 వరకు ఆర్టీసీ రూ. 57 లక్షలు ఆర్జిస్తే, డిసెంబర్, 9 నుండి ఒక్క సంవత్సరంలోనే రూ. 12.4 కోట్లు, 2024-25 లో 23.09 కోట్లు, ఈ సంవత్సరంలో ఇప్పటి వరకు 7 కోట్లు లాభం ఆర్జించినట్లు తెలితాజేశారు. అహర్నిషలు కృషి చేస్తూ ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా కల్పిస్తున్నందుకు ఆర్టీసీ యాజమాన్యం, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఒక్క వనపర్తి జిల్లాలోనే 2.35 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం అన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాల్లో మహిళలకే మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు, వడ్డీ లేని రుణాలు, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సులకు యజమానులను చేయడం, సోలార్ విద్యుత్ వంటి అన్ని పథకాలు మహిళలకే ఇస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలు ఒక్కొక్కటిగా అమలు చేయడం జరుగుతుందని, రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోని ఇతర రాష్ట్రాలతో కాకుండా ప్రపంచంతో పోటీపడే విధంగా అభివృద్ధి సాధిస్తామని చెప్పారు. రాష్ట్ర రవాణా, బి.సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ త్వరలో వనపర్తి జిల్లాను సందర్శించనున్నారనీ ఈ సందర్భంగా వనపర్తి జిల్లాలో కొత్తగా 10 ఎలక్ట్రిక్ బస్సులను మంజూరు చేసి ప్రాత.భోయసవం చేయనున్నారని తెలిపారు. అదేవిధంగా సబ్ రిజిస్ట్రార్, ఆర్టీఏ కార్యాలయాలకు స్వంత భవనాలు మంజూరు చేసి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొననున్నట్లు తెలియజేశారు. అనంతరం వనపర్తి పట్టణం నుండి ప్రతిరోజూ ఆర్టీసీలో ప్రయాణం చేస్తున్న మహిళలను శాసన సభ్యులు శాలువాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వనపర్తి మార్కెట్ కమిటి చైర్మన్ పి. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్టీసీ కనుమరుగయ్యే స్థితి నుండి లాభాల బాట పట్టి నేడు సిబ్బంది ప్రతి నెల సకాలంలో జీతభత్యాలు పొందే స్థాయికి ఎదిగింది అన్నారు. వనపర్తి బస్ స్టేషన్ లో కొత్తగా ప్లాట్ ఫారం లు ఏర్పాటు చేయాల్సి ఉందని, బస్సుల సంఖ్యను సైతం పెంచే విధంగా శాసన సభ్యులు కృషి చేస్తున్నారని తెలిపారు. డి.యం. ఆర్టీసీ వేణుగోపాల్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు స్వరూప, కాంగ్రెస్ పార్టీ మహిళ ప్రతినిధులు శ్రీలత రెడ్డి, మాజీ కౌన్సిలర్లు భువనేశ్వరి, జయసుధ, పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

### - మండల విద్యాశాఖాధికారి బషీర్ అహ్మద్



**లింగాల, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మండల విద్యాధికారి బషీర్ అహ్మద్ సూచించారు. బుధవారం మండల కేంద్రమైన లింగాలలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి రికార్డులను. స్టాక్ రూమ్ లో నిత్యావసర సరుకులను పరిశీలించారు. వంట గదిలో శుభ్రత పాటించాలని సూచించారు. పరిశుభ్రత, నాణ్యతతో భోజనం తయారు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. భోజనం రుచి, నాణ్యతను గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన విద్యా బోధనతో బాలికలు చదువులో రాణించే విధంగా చూడాల్సిన బాధ్యత బోధన సిబ్బందిపై ఉందన్నారు. విద్యార్థులకు అందించే నోట్ బుక్స్, టెక్స్ట్ బుక్స్, యూనిఫామ్ వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ శారద ను సూచించారు.

## ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో డిప్యూటీ తాసిల్దార్‌కు వినతి పత్రం



**పెద్దకొత్తపల్లి, మేజర్‌న్యూస్:** మండలకేంద్రంలోని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై ప్రభుత్వాన్ని స్పందించాల్సిందిగా డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో బుధవారం భారీ స్థాయిలో వినతిపత్రం సమర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల డిప్యూటీ రమేష్ కి మొత్తం 26 డిమాండ్లతో కూడిన మెమోరాండం అందజేసి, రాష్ట్ర ముఖ్యమంత్రికి చేరవేయాలని కోరారు. డిమాండ్లలో పెండింగ్ బదిలీలు, పదోన్నతులు, ఖాళీ పోస్టుల భర్తీ, కాంట్రాక్టు ఉపాధ్యాయుల సమస్యలు, ఉద్యోగ భద్రత వంటి కీలక అంశాలు ఉన్నాయని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నేతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ప్రతినిధులు పి. మహేష్ బాబు, మహమ్మద్. గౌస్ పాషా, డి. మల్లయ్య, వి. లక్ష్మీపతి, డి. లత, మహమ్మద్. శర్మది బేగం, సాయి కృష్ణ గౌడ్, శివ, శ్రీకాంత్ రెడ్డి పాల్గొని, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కానిదాకా పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఉపాధ్యాయుల పోరాటం ఆదర్శంగా నిలవాలంటూ పలువురు స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు సంఘీభావం తెలిపారు.

## గ్రామాల అభివృద్ధికి పెద్దపీట: ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



**గండీడ్ మేజర్ న్యూస్:** గ్రామాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పలు గ్రామాలలో సిసి రోడ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రతి వీధిలో సిసి రోడ్డు ఏర్పాటుతోపాటు, అన్ని రంగాలలో గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామని అన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు, 500 కే గ్యాస్ సిలిండర్,సన్న బియ్యం,రెండు వందల యూనిట్ల ఉచిత కరెంటు, రైతు భరోసా,ఆత్మీయ భరోసా, రైతు రుణమాఫీ,రేషన్ కార్డులు, పదిలక్షల వరకు ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు వైద్య సేవాలు అందుతున్నాయని, ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి వారికి భరోసగా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి,పీసీసీ సభ్యులు నరసింహారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, అనంత లక్ష్మారెడ్డి,పుల్లారెడ్డి, బిసి సెల్ అధ్యక్షులు శంకరయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆశన్న, ప్రభాకర్ రెడ్డి, వికారాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి హరిందర్ రావు,మాలెల వెంకన్న గౌడ్, మోహన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత వేగవంతంగా క్రిటికల్ కేర్ సెంటర్ నిర్మాణ పనులను పూర్తి చేయాలి

- జిల్లా ఆసుపత్రిలో 50 పడకల అత్యాధునిక చికిత్సా కేంద్రం
- జిల్లా కేంద్రంలో త్వరలోక్రిటికల్ కేర్ సెంటర్
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని మెడికల్ కాలేజీ ఆవరణలో రూ.23.75 కోట్లతో నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ సెంటర్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ బుధవారం సందర్శించి నిర్మాణ పనుల పురోగతిపై ఆరా తీశారు. జిల్లా కలెక్టర్ నిర్మాణ పనులను పరిశీలించి, నిర్మాణ పనులను వేగవంతంగా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తిచేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనులను అత్యంత వేగవంతంగా చేపట్టి అక్టోబర్ నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఆయుష్మన్ భారత్ హెల్త్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ మిషన్లో భాగంగా నాగర్ కర్నూలు జిల్లాకు మంజూరైన క్రిటికల్ కేర్ సెంటర్ ద్వారా అత్యవసర పరిస్థితుల్లో చికిత్సలు అందించేందుకు అణువుగా 50 పడకలను ఏర్పాటు చేయనున్నట్లు, అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన వనరులతో జిల్లా కేంద్రంలో ఏర్పాటు కానున్నట్లు పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం జిల్లాకు మంజూరు చేసిన క్రిటికల్ కేర్ సెంటర్ ను అత్యంత వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు వైద్య సేవలకు అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ అధికారులను ఈ సందర్భంగా ఆదేశించారు. క్రిటికల్ కేర్ సెంటర్ నిర్మాణ పనులతో పాటు పరికరాల ఏర్పాట్లు మౌలిక వసతుల కల్పనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూపాయలు 23.75 కోట్ల వ్యయంతో నిర్మించిన అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి తేనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఉషారాణి, డాక్టర్ రోహిత్, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు ఉన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించాలని ఎంపీడీవోకు వినతి



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించాలని కోరుతూ అచ్చంపేట పట్టణంలో వికలాంగుల సాధన కమిటీ అచ్చంపేట మండలం కన్వీనర్ చౌట మల్లేష్ ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మార్వో, ఎంపీడీవో మధుసూదన్ గౌడ్ లకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికలాంగులకు రాబోయే "స్థానిక సంస్థల్లో చత్తీస్‌ఘడ్, రాజస్థాన్ మరియు తమిళనాడు రాష్ట్రల్లో మాదిరిగా ప్రాతినిధ్యం కల్పించెవిధంగా రాష్ట్ర ప్రభుత్వానికి సిపార్స్ చేయాలని ఎమ్మార్వోను ఎంపీడీవోను స్థానిక సంస్థల ప్రాతినిధ్య సాధన కమిటీ అచ్చం పేట ప్రతినిధి బృందం కలిసి వినతిపత్రాన్ని అందజేసిందని తెలిపారు. ఈ వినతిపత్రంలో గ్రామ పంచాయతీలు, మండల పరిషత్‌లు మరియు జిల్లా పరిషత్‌లలో నామినేటెడ్ సభ్యులుగా వికలాంగులను నియమించాలని విజ్ఞప్తి చేశారు. పాలనా వ్యవస్థలో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా వికలాంగుల అభివృద్ధికి అవసరమైన సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలవుతాయని ఎమ్మార్వో ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లామని. వికలాంగులు స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం పొందితే, రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు, వికలాంగుల పెన్షన్లు తదితర పథకాలు కోట ప్రకారం పూర్తిస్థాయిలో వికలాంగులకు అందుతాయని, వికలాంగులు ప్రత్యక్షంగా పాలనా వ్యవస్థలో భాగస్వాములుకావడం వల్ల తమ సమస్యలు అధికారులకు స్పష్టంగా తెలియజేయగలని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం స్థానికసంస్థల ఎన్నికల నిర్వహణకు సన్నాదం అవుతున్నందున తక్షణమే నిర్ణయం తీసుకుని స్థానిక సంస్థల్లో నామినేటెడ్ ద్వారా వికలాంగులను నియమించే విధంగా రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్స్ చేయాలని స్థానిక సంస్థల ప్రాతినిధ్య సాధన కమిటీ ఎమ్మార్వో ఎంపీడీవోలను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థలో వికలాంగుల పాతి నిత్య .సాధన కమిటీ జిల్లా కన్వీనర్ రాజశేఖర్. జిల్లా అధ్యక్షుడు ఏ.శంకర్. అచ్చంపేట టౌన్ కన్వీనర్ గణేష్ కుమార్, నాయకులు ఆంజనేయులు. రవీందర్ గౌడ్. సైదులు. తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

- రేవంత్ సర్కార్ మోసాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి
- కెసిఆర్ పాలనలో అమలైన పథకాలు,గ్రామాలలో అభివృద్ధి ప్రతి ఒక్కరు గుర్తించుకోవాలి
- మండల స్థాయి కార్యకర్తల సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా బాసుహనుమంతు నాయుడు హాజరయ్యారు. అనంతరం,మండల పరిధిలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులు అర్పించి,బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరిం చారు. అదే విధంగా, సభ వేదికపై మహాత్మ జ్యోతిరావు పూలే,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్,ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటాలకు పూలమాల వేసి,నివాళులర్పించారు. బాసు హనుమంతు నాయుడు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. బాసు హనుమంతు నాయుడు మాట్లాడుతూ గ్రామాల్లో కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధించేలా కృషి చేయాలన్నారు.గత కేసీఆర్ ప్రభుత్వం హాయంలో చేసిన అభివృద్ధి,ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ హాయంలో ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమైందని,గ్రామాల్లో చర్చ పెట్టి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని సూచించారు. వార్డు మెంబర్ నుండి ఎంపీపీ,జెడ్పీటీసీ వరకు బీఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కార్యకర్త కష్టపడి పని చేయాలని, పార్టీ గెలుపు కోసం కష్టపడి పని చేసిన కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చక్రధర్ రావు, జి.రాఘవేంద్ర రెడ్డి, మోనేష్, రాజారెడ్డి, వెంకటేష్ నాయుడు, సోమశేఖర్ రెడ్డి,పాతపాలెం శ్రీనివాస్ గౌడ్,జాంపల్లి భారత్ సింహరెడ్డి, మాజీ ఎంపీటీసీ భీచుపల్లి, పటేల్ జనార్దన్ రెడ్డి,చక్రదర్ రెడ్డి,ఎస్.రాము నాయుడు, జయసింహా రెడ్డి, శేఖర్ నాయుడు, గంజిపేట రాజు, శ్రీరాములు, నూర్ పాష, మాజ్, జి.కృష్ణ రెడ్డి, మహాదేవప్ప, కొండాపురం గోవిందు,బాసు గోపాల్, రాయపురం వీరేష్ నాయుడు, అబ్రహం, గోవర్ధన్, ఫార్చునర్ నాయుడు, ముని మౌర్య, నర్సింహులు ,శ్రీనివాస్, కుర్వసీతారాములు, శ్రీకాంత్, ఆంజనేయులు, సుధాకర్, నర్సింహులు, గంగాధర్, మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ నిర్వహణ అవశ్యకత పై జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమం



**నాగర్‌కర్నూల్ ఎడ్యు కేషన్ మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ పట్ట ణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గ్రంథాలయ నిర్వహ ణ, ఆవశ్యకత స్నేహపూర్వ గ్రంథాలయం ఏర్పాటు కోసం తీసుకోవాల్సిన చర్యల గురించి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లాలోని అన్ని మండలాల నుండి 57 కాంప్లెక్స్‌లలో కాంప్లెక్స్‌కి ఇద్దరి చొప్పున 114 మంది ఉపాధ్యాయులు పాల్గొని శిక్షణ పొందారు. రేపు మరియు ఎల్లుండి జిల్లాలో జరగబోయే స్కూల్ కాంప్లెక్స్ సమావేశాల్లో ఈ లైబ్రరీ నిర్వహణ ప్రాముఖ్యత ఆవశ్యత గురించి వివరించనున్నారని, పాఠశాలలో గ్రంథాల యాలు క్రియాశీలకంగా మారాలని, ప్రతి విద్యార్థి పుస్తకంతో మమేకమై పఠన అభిలాషను పెంచుకోవాలని, ప్రతి విద్యార్థికి సృజనాత్మకతను ఊహాశక్తిని పెంచుకునేలా కథలను బోధించాలని పాఠశాలల్లో గ్రంథాలయ పీరియడ్ కచ్చితంగా నిర్వహించాలని జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ తెలిపారు. డిఆర్పీలు మణికంఠరావు, రఘురామారావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మరిన్ని పరి-శోధనలతో యూనివర్సిటీకి మంచి పేరు తేవాలి

### - ఉపకులపతి ఆచార్య జి ఎన్ శ్రీనివాస్



**మహబూబ్‌నగర్ పియూ మేజర్ న్యూస్:** పాలమూరు యూనివర్సిటీ లో ఫిజిక్స్ విభాగం లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న డా అంకం భాస్కర్ చేసిన పరిశోదన పత్రం అంతర్జాతీయ జర్నల్ క్యూ 1(హై ఇంపాక్ట్ ఫ్యాక్టర్) జర్నల్ ఆఫ్ అల్లోస్ ,కాంపౌండ్స్‌లో ప్రచురితం అయింది. ఈ సందర్భంగా వీసీ బుధవారం వివరాలు తెలియజేశారు.నానో పార్టికల్స్ తయారీ,నిర్మాణం, ఒప్టికల్ ,మాగ్నెటిక్ ప్రాపర్టీస్ మరియు వాటి బయాలజికల్ ఆక్టివిటీ పేపర్ మంచి జర్నల్ లో ప్రచురితం కావడం గొప్ప విషయమని, మరిన్ని పరిశోదనలు చేసి యూనివర్సిటీ కి మంచి పేరు తేవాలని అన్నారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రమేష్ బాబు మాట్లాడుతూ ,న్యాక్ గ్రేడింగ్ పెంపు లో హై ఇంపాక్ట్ పబ్లికేషన్స్ దోహదపడతాయాని అన్నారు.

## పెద్దకొత్తపల్లిలో బీజేపీ మండల కార్యాశాలలో స్థానిక సంస్థలలో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలకు పిలుపు



**పెద్దకొత్తపల్లి, (మేజర్ న్యూస్) :** బీజేపీని గ్రామ స్థాయిలో బలోపేతం చేసి, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలన్న సంకల్పంతో పెద్దకొత్తపల్లి మండలంలో బుధవారం బీజేపీ మండల కార్యాశాలను నిర్వహించారు. ఈ కార్యక్రమం మాజీ జిల్లా అధ్యక్షులు, కొల్లాపూర్ నియోజ కవర్గ ఇన్చార్జ్ శ్రీ ఎల్లేని సుధాకర్ రావు సూచనల మేరకు, మండల అధ్యక్షుడు దేశమోని పరుశరాముడు నేతృత్వంలో ఘనంగా నిర్వహించబ డింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు దేశమోని పరుశరాముడు మాట్లాడుతు ప్రతి గ్రామపంచాయతీలో బీజేపీ జెండా ఎగరాలన్నదే మా లక్ష్యం అని తెలిపారు. కార్యకర్తలందరూ ప్రజల మధ్య ఉండి వారి సమస్యలను తెలుసుకొని, పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు తెలియజేయాల న్నారు. పోటీల్లో పాల్గొనాలనుకునే నాయకులు ప్రజలతో నిత్యం మమేకం కావాలని పిలుపునిచ్చారు.ముఖ్యంగా గ్రామ స్థాయి నాయకుల మధ్య సమన్వయం కీలకం అని పేర్కొన్నారు. కార్యకర్తలు నాయకులు అందరూ సమన్వయంతో పనిచేస్తేనే ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు స్థాయిలో బీజేపీ విజయ పతాకాన్ని ఎగరవేయటం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యాచరణకు స్థానిక బీజేపీ కార్యకర్తలు పెద్దఎత్తున హాజరై, పార్టీ పట్ల తమ నిబద్ధతను తెలియజేశారు. గ్రామాల్లో బీజేపీ ప్రభావాన్ని పెంచే దిశగా ఈ కార్యాల ప్రధాన కేంద్రంగా పనిచేస్తుందని, నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు.ప్రజా సమస్యలపై స్పందించే పార్టీగా బీజేపీ నిలబడాలని, ప్రతి కార్యకర్త కృషి చేయాలని నేతలు పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కంకర పరిచి రోడ్డును వదిలేసిన కాంట్రాక్టర్

### - సంవత్సరం దాటిన ముందుకు సాగని రోడ్డు పనులు

### - ఇబ్బందులకు గురి అవుతున్న ప్రయాణికులు



**ఉప్పునుంతల మేజర్‌న్యూస్:** ఉప్పునుంతల మండలంలోని మామిళ్ళపల్లి నుండి జినుకుంటా వరకు ఉన్న 4 కిలోమీటర్ల రోడ్డు దాదాపు 20 సంవత్సరాల క్రితం వేయబడి పూర్తిగా దెబ్బతినడంతో, కొత్త బీటీ రోడ్డు నిర్మాణానికి 3 కోట్ల 60 లక్షల రూపాయలు మంజూరయ్యాయి. అయితే, కాంట్రాక్టర్ కంకరం, మొరము పరిచి సంవత్సరం క్రితం పనులను ప్రారంభించినప్పటికీ, ప్రభుత్వం నుండి బిల్లులు సకాలంలో చెల్లించకపో వడంతో పనులను మధ్యలోనే వదిలేశాడు. దీంతో రైతులు, వాహనదారులు, ముఖ్యంగా స్కూల్ బస్సులు, ఈ రహదారిని ఉపయోగించే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కంకర రోడ్డు వల్ల ద్విచక్ర వాహనాలు దెబ్బతినడం, ప్రయాణికులకు గాయాలు కావడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. స్థానిక ఎమ్మెల్యే మరియు అధికారులు చొరవ తీసుకొని, కాంట్రాక్టర్‌తో బిల్లుల చెల్లింపు సమస్యను పరిష్కరించి, బీటీ రోడ్డు నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయించాలని స్థానికులు కోరుతున్నారు. ఈ సమస్యను వేగంగా పరిష్కరించడానికి పంచాయతీ రాజ్ శాఖ లేదా సంబంధిత అధికారులతో సంప్రదించి, పనులు పునఃప్రారం భించేలా చర్యలు తీసుకోవాల్సిన కోరుతున్నారు.



ప్రభుత్వం నుండి బిల్లులు రావడం లేదని కాంట్రాక్టర్ పనులను మధ్యలో వదిలేశాడు. చెన్న మహేష్ పిఆర్ఏఈ సంబంధిత అధికారులు,ఎమ్మెల్యే చొరవ తీసుకొని త్వరగా రోడ్డు పూర్తి చేయాలని కోరుతున్నాము.

– సామ వెంకటేష్,మామిళ్ళపల్లి గ్రామం

# డబల్ బెడ్ రూమ్ కాలనీ సమస్యలపై ఆందోళన

### - సిపిఎం పట్టణ కార్యదర్శి చంద్రకాంత్



**పాలమూరు మేజర్ న్యూస్:** దివిటీపల్లి డబుల్ బెడ్‌రూమ్ కాలనీ సమస్యలపై ఆందోళన చేస్తామని సిపిఎం పట్టణ కార్యదర్శి బి చంద్రకాంత్ తెలిపారు. బుధవారం డివిటి పల్లి డబుల్ బెడ్ రూమ్ కాలనీల్లో సర్వే చేపట్టి, రోడ్లపై వర్షపు నీరు మల్లుకొని తీవ్ర ఇబ్బందులు పడుతున్న బాధితులను కలిసి మాట్లాడారు. గత మూడు రోజులుగా సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై సర్వే చేపడుతున్నామని, అంతర్గత రోడ్లు వేయనందున ప్రజలు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని, డ్రైనేజీ పైపులు పగిలి మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తుందని, ప్రభుత్వం కనీస వసతులు కల్పించడంలో విఫలమైందని విమర్శించారు.కార్యక్రమంలో సిపిఎం సభ్యులు రాజకుమార్ , భాను ప్రసాద్ గోపాల్, ముని రా బేగం, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బందు విజయవంతం

### - ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి మాగాణి ప్రశాంత్



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నాడు మండలంలో విద్యాసంస్థల బంద్ నిర్వహించడం జరిగిందని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి మగాని ప్రశాంత్ తెలిపారు. ఈ సందర్భంగా బంద్‌ను ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ మండల నేత చింతల నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖకు విద్యాశాఖ మంత్రి నియమించాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈఓ, డిఇఓ పోస్టులు భర్తీ చేయాలి. ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి. అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలకు మౌలిక సదుపాయాలు కల్పించి, నిధులు ఇవ్వాలి. అన్ని స్కూళ్లలో పి ఈ టీ పోస్టులు భర్తీ చేయాలి. స్వీపర్, అటెండర్ పోస్టులను భర్తీ చేయాలి. విద్యార్థులకు ఆర్టీసీలో ఉచిత బస్ పాస్ ఇవ్వాలి. హాస్టల్ విద్యార్థులకు పెండింగ్ కాస్మోటిక్ చార్జీలను విడుదల చేయాలి. అద్దె భవనాల్లో నడుస్తున్న వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలి. బెస్ట్ అవైలబుల్ స్కీమ్ పెండింగ్ బకాయిలు విడుదల చేయాలి. ఎయిడెడ్ పాఠశాలలకు పెండింగ్ నిధులు ఇవ్వాలి. ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలి. పెండింగ్ స్కాలర్షిప్స్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేయాలి. గురుకులాల్లో ఆ శాస్త్రీయంగా తీసుకువచ్చిన సమయపాలనను మార్చాలి. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులు నియంత్రణ చట్టం తీసుకురావాలి అని డిమాండ్ చేశారు. ఎన్ ఈ పి .2020 తెలంగాణలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలి. అనంతరం ర్యాలీ నిర్వహించి తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి తాహసిల్దార్‌కి విద్యారంగ సమస్యలపై డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసిల్దార్‌కి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆకాష్, గణేష్, శివ, భవాని, రమ్య, అక్షిత, మధుప్రియ, కీర్తి, సింధు, కీర్తన అర్చన, అనిత తదితరులు పాల్గొన్నారు.

# అదనపు తరగతి గదుల నిర్మాణానికి మోక్షం ఎప్పుడో

### - వర్షానికి కారుతున్న వంట షెడ్డు



**కోడేరు, మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని ఎత్తం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అదనపు తరగతి గదుల కొరత వేధిస్తున్నది. ఈ విద్యా సంవత్సరం సరైన అదనపు తరగతి గదులు ఉన్నట్లయితే విద్యార్థుల ప్రవేశాల సంఖ్య మరింత పెరిగేదని ఉపాధ్యాయులు తెలిపారు. గత సంవత్సరం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మన ఊరు– మనబడి పథకంలో భాగంగా ఎంపిక కావడంతో ఉన్న కొన్ని తరగతి గదులను కూల్చివేశారు. దీంతో తరగతి గదుల సంఖ్య తగ్గిపోయింది. పేద విద్యార్థులకు నిరంతరం నైపుణ్యం తో కూడిన విద్యను అందించడంలో ఎత్తం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఎల్లవేళలా కృషి చేస్తున్నది. అదే ఉద్దేశంతో తల్లిదండ్రులు ఈ విద్యా సంవత్సరం కూడా విద్యార్థులను పాఠశాలలో అధిక సంఖ్యలో చేర్చుతున్నారు. అయినప్పటికీ విద్యార్థుల సంఖ్య పెరగడంతో ఒకే రూమ్ లో రెండు తరగతులను నిర్వహిస్తూ విద్యార్థులకు విద్యాబోధన అందిస్తున్నారు. విద్యాశాఖ ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నందుకు రోజురోజుకీ విద్యార్థుల సంఖ్య పెరుగుతున్నందుకు విద్యార్థులకు సరిపడా అదనపు తరగతి గదుల నిర్మాణం సత్వరమే చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. అదేవిధంగా వర్షాకాలం కావడంతో వంట షెడ్డు పూర్తిగా నీరు కారుతున్నదని, వంట షెడ్డు పై ఉన్న రేకులు కొన్ని లేకపోవడంతో వర్షానికి కట్టెలు తడిసి వంట చేయలేకపోతున్నానని మధ్యాహ్నం భోజన కార్మికురాలు తెలిపారు. ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని అదనపు తరగతి గదుల నిర్మాణం మరియు వంట షెడ్డు పునర్నిర్మాణం చేపట్టి విద్యార్థుల ఇబ్బందులను తొలగించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## పీయూ క్యాంపస్‌లో పలు హాస్టల్స్‌కు వార్డెన్‌ల నియామకం



**మహబూబ్‌నగర్ పియూ మేజర్ న్యూస్:** బుధవారం పాలమూరు యూనివర్సి టీలో పలు హాస్టలకు వార్డెన్ లను నియమిస్తూ ఉపకులపతి ఆచార్య జి ఎన్ శ్రీనివాస్ ,రిజిస్ట్రార్ ఆచార్య పూస రమేష్ బాబు నియామక ఉత్తర్వులు జారీ చేశారు.మహిళా వసతి గృహం వార్డెన్ గా కంప్యూటర్స్ విభాగానికి చెందిన డాక్టర్ సబిత,,పీజీ బాయ్స్ హాస్టల్ వార్డెన్లుగా కెమిస్ట్రీ విభాగానికి చెందిన ఏ సుదర్శన్ రెడ్డి,కామర్స్ విభాగాన్ని చెందిన డాక్టర్ వెంకటేష్ ,న్యూ పీజీ బాయ్స్ హాస్టల్ వార్డెన్‌గా ఎంబీఏ విభాగానికి చెందిన డాక్టర్ ఎస్ ఎన్ అర్జున్ కుమార్ లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసే సమావేశంలో వీసీ మాట్లాడుతూ ,విద్యార్థులకు నాణ్యమైన భోజనం వందే విధంగా, అన్ని వసతులు అందే విధంగా చూడాల్సిన బాధ్యత వార్డెన్లపైన ఉంటుందని, ఏదైనా సమస్య ఎదురైనప్పుడు వెంటనే అధికార దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో చీఫ్ వార్డెన్ డాక్టర్ మన్నెమోని కృష్ణయ్య పాల్గొన్నారు.

## ఉపాధ్యాయల టిఎస్‌యూటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం, రెండో పిఆర్సీని వెంటనే ప్రకటించాలని డిమాండ్



**రేవల్లీ మేజర్‌న్యూస్:** రేవల్లీ మండలంలోని కేశంపేట, తలుపునూరు, రేవల్లి, నాగపూర్, శానాయిపల్లి పాఠశాలలో ఉపాధ్యాయుల టిఎస్‌యుటిఎఫ్ సభ్యత్వం నమోదు కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలొ యుటిఎఫ్ మండల అధ్యక్షుడు వి రాము మాట్లాడుతూ రాష్టంలొ పనిచేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన రెండో పిఆర్సీని వెంటనే ప్రకటించాలని టిఎస్ యుటిఎఫ్ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. అనంతరం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తాహాశీల్దార్ లక్ష్మి దేవి కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.కృష్ణయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లను చేపట్టాలని, పెండింగ్లో ఉన్న ఐదు డీఎలను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ కుబేరులో పెండింగ్లో ఉన్న జిపిఎఫ్, టిఎస్జిఎల్ఐ మెడికల్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గోపాల్ పేట మండల ప్రధానకార్యదర్శి వి.రాము, యం.సురేష్, రేవల్లీ మండల ప్రధాన కార్యదర్శి జి.కృష్ణయ్య, కోశాధికారి బి.రాముడు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలికల కళాశాల సమస్యలపై ఎమ్మెల్యే మేఘారెడ్డికి వినతి పత్రం అందజేసిన అధ్యాపకులు



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి, కళాశాల సమస్యల గురించి ప్రిన్సిపల్ ఆనంద్ సార్, ఎమ్మెల్యేకి వివరించడం జరిగింది. కళాశాలలో అమ్మాయిల సంఖ్య బాగా ఉండడం, పాతబడిన టాయిలెట్స్ వాడుకానికి అంత అనుకూలంగా లేవని, కొత్త వాష్రూమ్స్ నిర్మాణం చాలా అత్యంత అవసరమని ప్రిన్సిపల్ ఆనంద్ తెలియజేశారు. ఎమ్మెల్యే మెగారెడ్డి వెంటనే స్పందిస్తూ, బాలికల జూనియర్ కళాశాలకు వాష్ రూమ్స్ గురించి ప్రభుత్వము నుండి ఆల్రెడీ అమౌంట్ శాంక్షన్ అయిందని, ఇంకా పనులు స్టార్ట్ చేయలేదా అని పక్కనున్న పర్సనల్ సెక్రెటరీకి తెలియజేశారు. వెంటనే పర్సనల్ సెక్రటరీ పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్‌కు ఫోన్ ద్వారా వాష్రూమ్స్ నిర్మాణం వెంటనే చేపట్టాలని తెలియజేశారు.నేను ఈనెల 26 తేదీ తర్వాత ఎప్పుడైనా కళాశాలను సందర్శిస్తానని ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరిస్తానని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం చాలా ఆనందాన్ని సంతోషాన్ని వ్యక్తం చేసి ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఆనంద్, అధ్యాపకులు కర్ణాకర్ గౌడ్,రాములు నాయక్, యాదగిరి, నరసింహ, రాజీ,కవిత, సరోజ, తదితరులు ఉన్నారు.

### ఇదేమీ రోడ్డు.. ఇవేమీ పనులు..

# జాతీయ నాయకులను మరిచిన పాలకులు

- విగ్రహాల చుట్టూ వదిలేస్తూ రోడ్డు పనులు
- లక్షలు పోసి కట్టిన ప్రహరీ గోడల కూల్చివేతలు
- బాధ్యతలు మరచిన ప్రజా ప్రతినిధులు



జ్యోతి రావు పూలే విగ్రహం ముందు రోడ్డు వేస్తున్న దృశ్యం



లక్షల రూపాయలతో వేసిన ప్రహరీ గోడను కూల్చివేస్తున్న దృశ్యం

**జడ్చర్ల అర్బన్, మేజర్‌న్యూస్:** జాతీయ రహదారి అంటే నిత్యం అనేక వాహనాలతో రద్దీగా ఉండే రోడ్డు.. కేంద్ర ప్రభుత్వం అనుభవం ఉన్న పెద్ద పెద్ద సంస్థలతో రోడ్డు వేసేందుకు టెండర్‌లు పిలిచి నాణ్యమైన పనులు చేపట్టే విధంగా చర్యలు చేపడుతుంది. కానీ జడ్చర్ల పట్టణంలో కొన్ని సంవత్సరాలుగా వేస్తున్న జాతీయ రహదారి 167 మాత్రం నిర్లక్ష్యానికి గురవుతుంది. ఇక్కడ రోడ్డు విస్తరణ పై అధికార ప్రతిపక్షపార్టీల నాయకులు సవాళ్లు విసురుకోవడంతోనే సరిపెడుతున్నారు కానీ కాంట్రాక్టర్ చేపడుతున్న పనులను కనీసం పరిశీలన కూడా చేయడంలేదు. సిగ్నల్ గడ్డ సమీపంలో గల జాతీయ నాయకుల విగ్రహాల తొలగింపు పై స్థానిక నాయకులతో పాటు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో సదరు రోడ్డు కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా పనులు చేస్తున్నాడని ఆరోపణలు వస్తున్నాయి. నిజానికి రోడ్డుపై ఉన్న జాతీయ నాయకుల విగ్రహాలు తొలగించిన తర్వాత పనులు చేపడితే అవి నాణ్యతగా ఉంటాయి.. కానీ ఇక్కడ మాత్రం విగ్రహాలను అక్కడే వదిలేసి చుట్టూ రోడ్డు వేసుకుంటూ పోతున్నారు. దీనివలన భవిష్యత్ లో సదరు విగ్రహాలు ఉన్న చోట రోడ్డు నాణ్యత లేకుండా పోవడంతో పాటు వర్షాలకు కుంగిపోతేనో లేక గుంతలు పడి ఏదైనా ప్రమాదం జరిగితేనో ఎవరిది బాధ్యత అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు కలుగజేసుకొని జ్యోతిరావు పూలే, మాజీ ప్రధాన మంత్రులు అయిన నెహ్రూ, ఇందిరా గాంధీ, తెలంగాణ ఉద్యమ కారుడు శ్రీకాంత చారి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలను అవసరాన్ని బట్టి తొలగించి పనులు చేపడితే బాగుంటుందని పట్టణ వాసులు కోరుతున్నారు.

**రోడ్డు కోసం వేసిన ప్రహరీ కూల్చివేత..!** జాతీయ రహదారి విస్తరణ లో భాగంగా స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు వేసిన ప్రహరీ గోడను ఇటీవల కాంట్రాక్టర్ కూల్చి వేశారు. ఎందుకు నిర్మించారు, ఎందుకు కూల్చివేశారు అనే విషయాలు స్థానిక నాయకుల కు సైతం తెలియకపోవడం విచారం. కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మిస్తున్న జాతీయ రహదారి విస్తరణలో ఎందుకు ఇలా ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారో ఎవరికి అర్థం కాని విషయం. ప్రజా సంఘాలతో మాట్లాడుతున్నాం



**త్వరలో తొలగిస్తాం, తహసిల్దార్ నర్సింగ్ రావు :** పట్టణంలో రోడ్డు పై ఉన్న జాతీయ నాయకుల విగ్రహాల తొలగింపు కోసం ఇప్పటికే పలుమార్లు ప్రజా సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించాం. ఇప్పటికే ఆలస్యం అవుతుంది త్వరలోనే విగ్రహాలను తొలగిస్తాం.



**పాలక వర్గంతో మాట్లాడుతున్నాం, కమిషనర్ లక్ష్మారెడ్డి :** జాతీయ నాయకుల విగ్రహాల తొలగింపు గతంలో వివాదం కావడంతో అన్ని సంఘాల నాయకులతో మాట్లాడి చూశాం. ఇప్పుడు మున్సిపల్ చైర్ పర్సన్ తో పాటు స్థానిక కౌన్సిలర్లతో కూడా మాట్లాడుతున్నాం. ఒకటి రెండు రోజుల్లో విగ్రహాల తొలగింపు కు చర్యలు చేపడతాం.

## ఫర్టిలైజర్ గోదాంలో యూరియా నిల్వలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు గౌడ్



**వనపర్తి రూరల్ మేజర్‌న్యూస్:** మండలపరిధి లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చిమనగుంటపల్లి గ్రామంలోని ఫర్టిలైజర్ గోదాంలో యూరియా నిల్వలను జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు గౌడ్ పరిశీలించారు. వనపర్తి జిల్లాకి సరిపడినంత యూరియా అందుబాటులో ఉందని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు గౌడ్ చిమనగుంటపల్లి గ్రామంలోని రైతులతో మాట్లాడుతూ మోతాదుని మించి యూరియాని వాడకూడదని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి కురుమయ్య, ప్రాథమిక సహకార సంఘం సీఈవో గోపాల్, సహకార సంఘం డైరెక్టర్ శేఖర్ రెడ్డి మరియు గ్రామ రైతులు పాల్గోన్నారు.

## రోడ్ల మరమ్మతులు చేపట్టండి

- అధికారులకు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు వినతి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** నారాయణపేట జిల్లా కేంద్రంలో ఉన్న అంతర్గత రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా మారాయని వెంటనే మరమ్మతులు చేపట్టండనీ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ ఒక ప్రకటనలో అధికారులను కోరారు. పట్టణంలో అడుగుకో గుంత ఏర్పడి వర్షం నీరు నిలిచి ప్రజలు వాహనదారులు వెళ్ళడానికినానా అవస్థలుపడుతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు.పట్టణంలోని ప్రధాన రోడ్లు ఎస్పి కార్యాలయం నుంచి వీర సావర్కర్ చౌరస్తా అక్కడి నుంచి చిన్న పిల్లల ఆస్పత్రి, జిల్లా ఆస్పత్రి నుంచి పళ్ళా బ్రిడ్జి వరకు రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయన్నారు అలాగే ప్రధా నమైన సరాఫ్ బజార్ నుంచి శివాజి నగర్ పళ్ల బ్రిడ్జి వరకు రోడ్డు అధ్వాన్నంగా మారి గుంతలు ఏర్పడి పజలు నానా అవస్థ లుపడుతున్నా రన్నారు. బహార్ పేట, పళ్ల, సింగార్ బేస్,అశోక్ నగర్ శ్రీ నగర్ కాలని, పళ్ల, హరిజన వాడతో పాటు అన్ని వార్డుల్లో అంత ర్గత రోడ్లు అధ్వాన్నంగా తయారై ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. గత పాలకులు, అధికారుల నిర్లక్ష్యంతో రోడ్లు అధ్వాన్నంగా తయారై మరమ్మతులకు నోచుకోక అవస్థలు పడాల్సి వస్తోందనీ విమర్శించారు. వెంటనే మరమ్మతులు చేపట్టి ప్రజల ఇబ్బందులు తీర్చాలని కోరారు.లేకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## రైతులకు కొనుగోలు చేసేటప్పుడు రసీదులు కచ్చితంగా ఇవ్వాలి

- ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన వ్యవసాయ సంచాలకు ప్రభాకర్ రెడ్డి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** రైతులకు కొనుగోలు చేసేటప్పుడు ఎరువులు దుకాణాలు యజమానులు రసీదులు కచ్చితంగా ఇవ్వాలని వ్యవసాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి సూచించారు. గోపాలపేట ఏదుల మండలాల్లోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు రైతు ఆగ్రో సేవా కేంద్రాలు సీడ్స్ షాపులు పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరల పట్టిక అందుబాటులో ఉంచాలని యూరియా నిల్వలను ప్రదర్శించాలి అని తెలిపారు అమ్మాలని వివరించారు రైతులకు యూరియా అందుబాటులో ఉందని తెలిపారు రైతులకు కొనుగోలు చేసినప్పుడు రసీదులు కచ్చితంగా ఇవ్వాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఏవో అరుణశ్రీ ఏఈఓ నాగరాజు ఉన్నారు.

## అక్రమ విద్యుత్ వినియోగదారులపై కేసులు నమోదు



**ఊర్కొండ, మేజర్ న్యూస్:** అక్రమంగా విద్యుత్ వినియోగిస్తున్న వారిపై కేసులు నమోదు చేసినట్లు విజిలెన్స్ డిఈ కామేశ్వరరావు అన్నారు. బుధవారం మండల కేంద్రంతో పాటు ఊర్కొండపేట శివారులోని గుట్టలపై ఆయనతో పాటు కల్వకుర్తి విద్యుత్ శాఖ ఏడీ శంకరయ్య ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు అక్రమంగా విద్యుత్ వినియోగిస్తున్న వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు రాతి కడిలను కట్ చేస్తున్న యంత్రాలను సీజ్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంతో పాటు ఊర్కొండ పేట శివారులోని గుట్టలపై విద్యుత్ ను అక్రమంగా వినియోగిస్తూ రాతి కడిలను కోయుటకు వాడుకుంటున్నారని అన్నారు. ప్రధానంగా చాలా దూరం నుండి విద్యుత్ తీగలను తీసుకురావడం వల్ల గ్రామాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని, ప్రమాదాలు కూడా చోటు చేసుకుంటున్నాయని, అధిక లోడుతో విద్యుత్ అంతరాయం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు సైతం కాలిపోతున్నాయని అన్నారు. గుట్టలపై ఎవరైనా అక్రమంగా విద్యుత్ వినియోగిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏడీ శంకరయ్య, ఏఈ సాయన్న గౌడ్, విద్యుత్ సిబ్బంది ఉన్నారు.

## వ్యవసాయ మరియు రెవెన్యూ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సంయుక్త తనిఖీలు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక ఆదేశాల మేరకు బుధవారం దామరగిద్ద మండలంలో ప్రత్యేక తనిఖీ నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా వ్యవసాయ అవసరాలకు వాడాల్సినటువంటి యూరియాను ఇతర పరిశ్రమ అవసరాలకు వాడుతున్నారన్న ఫిర్యాదు నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ,రెవిన్యూ,వ్యవసాయ శాఖ మరియు పోలీస్ అధికారులకు తనిఖీలు నిర్వహించాల్సిందిగా ఆదేశించిన నేపథ్యంలో, దామరగిద్ద పరిధిలోగల పెట్రోల్ బంక్ ను, ఫర్టిలైజర్ షాప్ లను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ వ్యవసాయ సంబంధ యూరియా వ్యవసాయేతర పనులకు వాడటం లేదని తనిఖీల్లో గుర్తించడం జరిగింది అన్నారు. అలాగే రైతులకు ఫర్టిలైజర్ సరిపడా అందుబాటులో ఉంది అని ఎరువులు కొన్న వారందరికీ బిల్లు తప్పకుండా అందించాలని ఈ సందర్భంగా ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ తిరుపతయ్య,మండల వ్యవసాయ అధికారి మనించందర్, %ూ×% రాజు పాల్గొన్నారు.

## డీఈఎఫ్ తయారీలో యూరియా వాడితే చర్యలు తప్పవు



**కృష్ణ మేజర్ న్యూస్ :** వ్యవసాయ పంటపొలాలకు వాడాల్సిన యూరియా ను డీజిల్ ఎగ్జాస్ట్ ఫ్లూయిడ్ (డీఈఎఫ్),అడ్‌బ్లూ లకు ఉపయోగిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని ఏఓ సుదర్శన్ గౌడ్,ఎస్ఐ నవీద్, తహశీల్దార్ శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వ్యవసాయ,రెవెన్యూ, పోలీస్ శాఖల అధ్వర్యంలో సంయుక్తంగా బుధవారం మండలంలోని పెట్రోల్ పంపులు,డీజిల్ ఎగ్జాస్ట్ ఫ్లూయిడ్ (డీఈఎఫ్) పరిశ్రమలను వారు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. డీఈఎఫ్ తయారీలో వాడుతున్న ముడి పదార్థాల వివరాలను ముద్రించి బోర్డును ఏర్పాటు చేయలని సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముద్రించిన సమాచార పత్రాన్ని కస్టమర్లకు అందించాలని పలు సూచనలు సలహాలు సూచించారు. వ్యవసాయ అవసరాలకు మాత్రమే యూరియా ను వాడుకోవాలే తప్ప ఎవరైనా ఇతర బ్లాక్ మార్కెటింగ్ కానీ పరిశ్రమలకు ఉపయోగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించకుండా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారు హెచ్చరించారు. ఈ తనిఖీలో భాగంగా పెట్రోల్ పంపు,డీఈఎఫ్ ,అడ్ బ్లూ లో ఎలాంటి వ్యవసాయ సంబంధిత యూరియా ను వాడటం లేదని గుర్తించినట్లు మండల వ్యవసాయ అధికారి, ఎస్సై, తహశీల్దార్ పేర్కొన్నారు.

# స్వర్ణ మల్లికను ఆదర్శంగా తీసుకోవాలి

**-గద్వాల జిల్లా జడ్జి ప్రేమలత.**
**- జడ్జిగా ఎంపికైన గట్టు సంఘం స్వర్ణ మల్లికకు బార్ అసోషియోషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం.**



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** గద్వాల జిల్లాలోనే తొలి జడ్జిగా ఎంపికైన గట్టు సంఘం స్వర్ణమల్లిక ను గద్వాల బార్ అసోసియేషన్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గట్టు సంఘం స్వర్ణ మల్లికను జూనియర్ న్యాయవాదుల అంతా ఆదర్శంగా తీసుకొవాలని జిల్లా జడ్జి ప్రేమలత సూచించారు. బుధవారం గద్వాల బార్ అసోసియేషన్ లో జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైన సీనియర్ న్యాయవాది గట్టు సంఘం సురేష్ కుమార్తె గట్టు సంఘం స్వర్ణమల్లికను బార్ అసోసియేషన్ సభ్యులు, సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి ప్రేమలత మాట్లాడుతూ గద్వాల బార్ అసోసియేషన్ కు చెందిన సీనియర్ న్యాయవాది గట్టు సురేష్ కుమార్తె స్వర్ణ మల్లిక జడ్జిగా ఎంపిక కావడం పట్ల అభినందనీయమన్నారు. జూనియర్ న్యాయవాదులు కూడా గట్టు సంఘం స్వర్ణ మల్లికను ఆదర్శంగా తీసుకొని జడ్జిలుగా ఎంపిక కావడానికి ప్రయత్నించాలని కోరారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు మాట్లాడుతూ నడిగడ్డ చరిత్రలోనే తొలి ఆడబిడ్డ గట్టు సంఘం స్వర్ణ మల్లిక జడ్జిగా ఎంపిక కావడం గర్వంగా ఉందన్నారు. గద్వాల బార్ అసోసియేషన్ కి చెందిన సీనియర్ న్యాయవాది గట్టు సురేష్ కుమార్తె గట్టు సంఘం స్వర్ణమల్లిక జడ్జిగా ఎంపిక కావడం పట్ల గద్వాల అసోసియేషన్ కు గర్వకారణం అన్నారు. గట్టు సంఘం స్వర్ణ మల్లికకు బార్ అసోసియేషన్ సభ్యులు సంపూర్ణ హర్షాతిరేకాలతో అభినందించారు. నాన్న ప్రోత్సాహంతోనే... నాన్న ప్రోత్సాహంతోనే జడ్జిగా ఎంపిక అయ్యానని నూతన జడ్జిగా ఎంపికైన గట్టు సంఘం స్వర్ణ మల్లిక తెలిపారు. నా లక్ష్యానికి నాన్న తోడ్పాటు ఎంతో ఉందన్నారు. అమ్మానాన్నలతో పాటు సోదరుడు న్యాయవాది సంతోష్, యూకే( ఇంగ్లాండ్ )లో ఉన్న సోదరి గట్టు సంగం శివజ్యోతి ప్రోత్సాహం ఎంతో ఉందన్నారు. జడ్జికి ఉండాల్సిన లక్షణాలు గౌరవం గురించి తండ్రి చెప్పేవాడని తెలిపారు. దీంతో జడ్జి కావాలని కోరిక బలంగా నాటుకుందని దాన్ని సాధించే దిశగా అడుగులు వేసి లక్ష్యాన్ని సాధించానని నూతన జడ్జిగా ఎంపికైన గట్టు సంఘం స్వర్ణ మల్లిక తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు జడ్జి ఎస్.రవికుమార్, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ వి.రవికుమార్, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి టి. లక్ష్మి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి నేరెళ్ల వెంకట హైమ పూజిత, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ ఉదయ నాయక్, న్యాయవాదులు మనోహర్, ఇస్మాయిల్,మధుబాబు,రాధాకృష్ణారెడ్డి, జయసింహా రెడ్డి,ఖాజా మోహీనోద్దీన్, రఘురాం రెడ్డి, ఇస్మాయిల్, గంగాధర్, శ్రీకాంత్, సుధాకర్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం చేయాలి

**- వనపర్తి జిల్లా వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ జయప్రదం.**




**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ పిలుపులో భాగంగా వనపర్తి జిల్లా వ్యాప్తంగా బందు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని విద్యాసంస్థల బంద్ అనంతరం రాజీవ్ చౌక్ లో విద్యార్థులతో నిరసన చేయడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎసు యు రాష్ట్ర సహాయ కార్యదర్శి పవన్ కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆది ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు వంశి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ పరిస్థితి ఆగమ్య గోచరంగా ఉందని కనీసం ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా మొద్దు నిద్ర పోతుందని విమర్శించారు. రాష్ట్రంలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో విచ్చలవిడిగా ఫీజులు దండుకుంటున్నారని ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు, ఎంఈఓ పోస్టులను భర్తీ చేయాలని,ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని, పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్, రియంబర్స్మెంట్ విడుదల చేయాలని గురుకులాలకు సొంత భవనాలు నిర్మించి, విద్యార్థులకు ఆర్టీసీలో ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న ప్రిన్సిపల్, లెక్చరర్ పోస్టులు భర్తీ చేయాలని,రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.లేని యెడల రాష్ట్రంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థులను ఏకం చేసి ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రామకృష్ణ, హరీష్,ప్రవీణ్,అశోక్ పిడిఎస్యు జిల్లా కార్యదర్శి అనిల్,సూర్య, గణేష్, వెంకటేష్, రాజు,నిఖిల్,భాస్కర్ ఏఐఎస్ఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విపత్తు ఎదురైతే తక్షణమే చర్యలు చేపట్టాలి.

**- జూరాల ప్రాజెక్ట్ ను సందర్శించిన జోగులాంబ జోన్ - డి.ఐ.జి.ఎల్. ఎస్. చౌహాన్ ఐపీఎస్.**



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** వర్షాల దృష్ట్యా ఎలాంటి విపత్తు ఎదురైనా ప్రజలు ప్రమాదాలకు గురి కాకుండా పోలీస్ శాఖ అన్ని చర్యలు తీసుకుంటుందని జోగులాంబ జోన్ డి. ఐ.జి. ఎల్. ఎస్. చౌహాన్ ఐపీఎస్ అన్నారు. బుధవారం డి.ఐ.జి జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ. టి. శ్రీనివాసరావు, ఐపీఎస్, వనపర్తి ఎస్పీ. రావుల గిరిదర్ ఐపీఎస్ లతో కలిసి ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టును సందర్శించి కృష్ణనదికి కర్ణాటక రాష్ట్రం నుండి వస్తున్న వరద ప్రవాహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా డిఐజీ మాట్లాడుతూ కృష్ణనదికి వచ్చే వరదల వల్లగాని, వర్షాల వల్లగాని ప్రజలకు ఎలాంటి విపత్తు ఎదురైనా తక్షణమే పోలీస్ శాఖ స్పందించి తగు చర్యలు చేపట్టెందుకు సిద్ధంగా ఉందని, కర్ణాటక రాష్ట్రం నుండి వరద ప్రవాహం తీవ్రంగా ఉన్నప్పుడు వనపర్తి జిల్లాలో 6 గ్రామాలు, జోగులాంబ గద్వాల జిల్లాలో 6 గ్రామాలు ఎక్కువగా ప్రభావం అయ్యే ప్రమాదం ఉందని ఆయా గ్రామాలలో అధికారులు చేపట్టాల్సిన చర్యలపై జిల్లా పోలీస్ అధికారులకు తగు సూచనలు ఇవ్వడం జరిగిందని అన్నారు. వరదలు,వర్షాలు ఎక్కువగా ఉన్నప్పుడు పోలీస్ శాఖ ఇతర శాఖల అధికారులతో సమన్వయము చేసుకుంటూ ప్రజలు ఎలాంటి ప్రమాదాలకు గురికాకుండా ఉండేలా చేపట్టాల్సిన చర్యలపై జిల్లా పోలీస్ అధికారులకు పలు సూచనలు చేసినట్లు డి.ఐ.జి తెలిపారు. జూరాల ప్రాజెక్టు సందర్శన అనంతరం డి.ఐ.జి జిల్లా




పోలీస్ కార్యాలయన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో గద్వాల డి. ఎస్పీ. వై. మొగిలయ్య, వనపర్తి డి.ఎస్పీ జె. వెంకటేశ్వర్లు, గద్వాల,అలంపూర్ సీఐలు టంగుటూరి శ్రీను, రవి బాబు, వనపర్తి సిఐ. రామ్ బాబు, ధరూర్, ఆత్మకూర్ ఎస్సై లు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యల పై తాసిల్దార్‌కు వినతి



**పాలమూరు మేజర్ న్యూస్:** ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటి ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ రూరల్ తహసీల్దారు శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ ,డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.రవికుమార్,పి.రవీందర్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ,ఉపాధ్యాయులకు పిఆర్సి ఇవ్వకుండా జాప్యం చేస్తుందని,పిఆర్సి నివేదికను వెలువరించి వెంటనే పిఆర్సి ప్రకటించాలని, ఉపాధ్యాయుల పదోన్నతీ,బదిలీ షెడ్యూల్ ప్రకటించి, అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని దశల వారి ఆందోళన చేపట్టనున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఎం.అక్తర్ హుస్సేన్, ఎం.అంజిలయ్య, నర్సప్ప, ఓంకార్ పాల్గొన్నారు.

## మోడల్ పాఠశాలలో పిజిటి ఇంగ్లీష్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం



**కోడేరు, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ పాఠశాలలో పిజిటీ ఇంగ్లీష్ పోస్ట్ కు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపల్ కే రాఘవేందర్ తెలిపారు. పిజిటి ఇంగ్లీష్ పోస్ట్ కు ఎంఏ ఇంగ్లీష్ మరియు బిఎడ్ తో పాటు టెట్ పరీక్ష క్వాలిఫై అయిన సర్టిఫికెట్స్ మరియు బయోడేటా తో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈనెల 26 నుంచి 28వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని, 28 వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు డెమో ఉంటుందని ఆయన తెలిపారు. మరిన్ని సందేహాలకు 9885765688 నంబర్ ని సంప్రదించాలన్నారు.

## త్వరలో పియులో ప్రాంగణ ఎంపికలు- రిజిస్ట్రార్ ఆచార్య పూస రమేష్ బాబు

**మహబూబ్ నగర్ పియూ మేజర్ న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీలో రానున్న రోజుల్లో మరిన్ని ప్రాంగణ ఎంపికలు ఉంటాయని రిజిస్ట్రార్ ఆచార్య పూస రమేష్ బాబు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. త్వరలో ఐసీఐసీఐ బ్యాంకు,పోస్ట్: రిలేషన్ షిప్ మేనేజర్, ఎలిజిబిలిటీ: ఎం.కామ్ అండ్ ఎం సీ ఏ శాలరీ: 3 వార్షికవేతన డేట్: జులై 31, 2025, కంపెనీ: అల్లఓటెడ్ సొల్యూషన్స్, పోస్ట్ –టాలెంట్ యాకక్విసిషన్ మేనేజర్ (ఎచ్ ఆర్ రిక్రూటర్) ఇన్సెంటివ్స్ అండ్ శాలరీ రూ 20,000,అలవెన్సు,ఎలిజిబిలిటీ: ఎం బి ఏ స్పెషలైజషన్ ఆగష్టు 2, 2025 మరిన్ని కంపెనీ లు ముందుకు వస్తున్నాయని అన్నారు.పాలమూరు యూనివర్సిటీ లో విద్యార్థులకు వారి సబ్జెక్టు తో పాటు, నైతిక విలువలు, సాఫ్ట్ స్కిల్స్ నేర్పిస్తున్నామని, పీ యూ లో పీజీ పూర్తి చేసిన విద్యార్థులు రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగాలు పొందుతూన్నారని రిజిస్ట్రార్ ఆచార్య పూస రమేష్ బాబు అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**లింగాల,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని మల్లోని చెరువు తాండ గ్రామానికి చెందిన కత్రావత్ కిషన్ నాయక్ (35) రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.బాధిత కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అచ్చంపేటకు వెళ్లిన కిషన్ నాయక్ సొంత పనులను ముగించుకుని మంగళవారం రాత్రి తన ద్విచక్ర వాహనంపై స్వగ్రామానికి తిరిగి వస్తుండగా మార్గమధ్యంలో బల్మూర్ మండలం అంబగిరి సమీపంలో ప్రమాదవశత్తు కిందపడి అపస్మారక స్థితిలో వెళ్ళాడు. తెల్లవారుజామున స్థానికులు అంబులెన్స్ కు సమాచారం ఇవ్వడంతో అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే కిషన్ నాయక్ మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు.పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ కిషన్ నాయక్ పార్థివదేహం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు.మృతుడి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే డాక్టరు వంశీకృష్ణ పరామర్శించి ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని భరోసా కల్పించారు.ఎమ్మెల్యే వెంట లింగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగేశ్వరరావు ఉన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు బల్మూర్ ఎస్సై రాజేందర్ తెలిపారు.

## పాత పాఠశాల భవనం కూల్చివేత



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కేశవరావుపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల పాత భవనం శిథిలావస్థకు చేరుకొని, గత రెండు రోజులుగా కురుస్తున్నవర్షాలకు సగం భవనం కూలిపోయింది. విద్యార్థులకు, సిబ్బందికి భద్రత సమస్యగా మారడంతో వెంటనే స్పందించిన పంచాయతీ కార్యదర్శి నరేందర్ జెసిబి సహాయంతో బుధవారం పూర్తిగా కూల్చివేయడం జరిగింది. పంచాయతీ కార్యదర్శి పనితీరు పట్ల విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్, నాయకులు సంతోష్ కుమార్, హరీష్ పాల్గొన్నారు.

## సీసీ రోడ్ల ఏర్పాటు కోసం కాలనీలలో పర్యటన



**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని 23వ వార్డులో, ఏడో వార్డులో సీసీ రోడ్లు, మురికి కాలువల నిర్మాణం కోసం మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత ఆయా వార్డు కౌన్సిలర్లతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలోని పలు కాలనిల్లలో రోడ్డు సమస్యలతో పాటు డ్రైనేజ్ సమస్యలు ఉన్నాయని ఎమ్మెల్యే దృష్టికి వెళ్లడంతో ఆయన ఆదేశాలతో ఈ రెండు వార్డులలో పర్యటించి సమస్యను గుర్తించడం జరుగుతుంది అన్నారు. త్వరలోనే రెండు వార్డులలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంల ఏడో వార్డు కౌన్సిలర్ గుండు ఉమాదేవి, కమిషనర్ లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ విద్యార్థులకు వైద్య పరీక్షలు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని కేజీబీవీ విద్యార్థులకు బుధవారం డాక్టర్ తేజశ్రీ ఆధ్వర్యంలో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీడీవో జయరాం నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు డాక్టర్లు వైద్య సిబ్బంది సలహా, సూచనలు, ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ చదువులో రాణించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలన్నారు.డా.తేజశ్రీ మాట్లాడుతూ విద్యార్థులు సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని,వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, అంటువ్యాధులు రాకుండా జాగ్రత్త వహించాలని,ఏమైనా వ్యాధుల లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేక అధికారి మాధవి, వైద్య సిబ్బంది రాములు, బాలమ్మ, విజయ, రాఘవేందర్, శరభలింగం, మానస, ఆశా కార్యకర్తలు నిర్మల, లక్ష్మి,సరోజ, కేజీబీవీ అధ్యాపక బృందం, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా పోరాటాలతోనే సమస్యల పరిష్కారం: వక్తలు



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** జిల్లాలో ప్రజా పోరాటాలతోని ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ అన్నారు. వనపర్తి అంబేద్కర్ చౌక్ లో ఆత్మకూరు సిపిఐ జిల్లా మహాసభలకు వెళ్లే వాహనాలను భారత జాతీయ మహిళా సమాఖ్య ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షురాలు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ ఎర్రజెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. దున్నేవాడికి భూమికోసం పేదలకు ఇల్లు ఇళ్ల స్థలాల కోసం రైతులకు రుణమాఫీ కోసం,కూలీలకు గిట్టుబాటు ధర కోసం, రైతుకు గిట్టుబాటు రేటు కోసం సిపిఐ పోరాడుతూ వస్తోందన్నారు. వందేళ్ళ సిపిఐ పోరాటంలో ఎన్నో విజయాలను సాధించిందన్నారు. జిల్లాలో పార్టీని బలోపేతం చేసి తాగు సాగునీరు సంక్షేమ పథకాల కోసం పోరాడాలు ఉన్నారు. అందుకు సిపిఐ లో చేరాలన్నారు. అనంతరం వాహనాలలో ఆత్మకూర్ బయలుదేరి వెళ్లారు. జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరామ్, పానగల్ మండల కార్యదర్శి డంగు కురుమయ్య, పెంటయ్య, పెద్ద హనుమంతు, జ్యోతి తదితరులుత పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ రంగ సమస్యలు పరిష్కరించాలి



**పాలమూరు మేజర్‌న్యూస్:** ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యారంగ పెండింగ్ సమస్యల పరిష్కారం కోరుతూ బుధవారం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో టీఎస్‌యుటిఎఫ్ మహబూబ్నగర్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు హేమంత్ కుమార్, అంతలేదు చంద్రయ్య ఆధ్వర్యంలో తహసీల్దార్ దేవేందర్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఉద్యోగ ఉపాధ్యాయ పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని, దశలవారిగా ఆందోళన చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ నాయకులు జావేద్, శ్రీధర్ , వెంకటేష్ పాల్గొన్నారు.

## జూరాల ప్రాజెక్టులో గల్లంతైన మృతదేహం లభ్యం మూడు రోజుల తర్వాత దొరికిన మృతదేహం




**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టులో గల్లంతైన యువకుడు మూడు రోజుల తర్వాత బుధవారం ఉదయము మృతదేహం లభించింది. ఈనెల 20న జూరాల ప్రాజెక్టు మీద ఓ కారు బైక్ ను ఢీకొట్టిన ఘటనలో మానవపాడు మండలం బూడిదపాడు గ్రామానికి చెందిన మహేష్ అనే యువకుడు నదిలో పడి మృతి చెందాడు. మృతదేహం కోసం ధరూర్ ఎస్ఐ శ్రీహరి ఆధ్వర్యంలో జాలర్ల సాయంతో పోలీసులు గాలింపులు చర్యలు చేపట్టారు. బుధవారం ఆత్మకూరు మండలం మూలమల్ల గ్రామ శివారులో గల కృష్ణానదిలో గుర్తు తెలియని మృతదేహం చేపల వేటకు వెళ్లిన జాలర్లకు కనిపించడంతో ఆత్మకూరు పోలీసులకు సమాచారం అందించారు. మహేష్ మృతదేహంగా గుర్తించినట్లు సమాచారం.

## బూతు స్థాయిలో కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలి మాజీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు భాష



**గోపాలపేట మేజర్ న్యూస్ :** రాబోయే స్థానిక ఎన్నికల కోసం బూతు స్థాయిలో కార్యకర్తలు నాయకులు ఒకరికొకరు సమన్వయంతో పనిచేయాలని మాజీ ఎస్సి మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు భాష సూచించారు గోపాలపేట మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి అధ్యక్షా మండల కేంద్రంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి స్థానిక సంస్థల ఎన్నికల ఇన్చార్జి జిల్లా అధ్యక్షుడు డి నారాయణ కోర్ కమిటీ మెంబర్ సబ్ రెడ్డి వెంకట్ రెడ్డి మండల ఇన్చార్జి కదిరి మధు పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గడిచిన 11 సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న సంక్షేమ పథకాలు వివరించాలని టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల వైఫల్యాలను ఎండగడుతూ ఎన్నికల విజయం కోసం వెళ్లాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్ గౌడు మండల మాజీ అధ్యక్షులు అరవింద్ రెడ్డి నారాయణ నాయకులు ప్రవీణ్ గౌడ్ జిల్లా కౌన్సిలర్ నెంబర్ మల్లీ చారి శివకుమార్ రామన్న గౌడ్ దిలీప్ సురేష్ నాగరాజు అశోక్ శివశంకర్ ధర్మయ్య లో ఉన్నారు.

## కేజీబీవీలో స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తుల స్వీకరణ..!



**కేటిదొడ్డి మేజర్ న్యూస్:** మండలం కేజీబీవీలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం బైపీసీలో 5 సీట్లు, ఫార్మా టెక్నాలజీలో 20 సీట్లు ఖాళీగా ఉన్నాయని, నేడు స్పాట్ అడ్మిషన్ల కై దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పాఠశాల స్పెషల్ ఆఫీసర్ పద్మావతి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థినిలకు మొదటి అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## ప్రజాపాలనలో ప్రభుత్వ ఉద్యోగులకు రక్షణ కరువు ఉద్యోగులకే రక్షణ లేకుంటే ఇక సామాన్య ప్రజల పరిస్థితి ఏంటి? : బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు బొదిగెలి శ్రీనివాస్



**ధన్వాడ మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రజా పాలనలో ప్రభుత్వ ఉద్యోగులకు రక్షణ కరువైందని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ విమర్శించారు. బుధవారం ధన్వాడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నారాయణ పేట జిల్లా,ధన్వాడ మండలంలో కొండాపూర్ గ్రామంలో పని చేస్తున్న విద్యుత్ శాఖ ఉద్యోగి సాయి రెడ్డిపై కాంగ్రెస్ నాయకుడి దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు.కాంగ్రెస్ ప్రజా పాలనలో ప్రభుత్వ ఉద్యోగులకు కనీస రక్షణ లేకుంటే ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటి? అని ప్రశ్నించారు.జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగులను అధికారం పేరుతో వేధించినా దాడులు చేసినా బీఎస్పీ ఊరుకోదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు బీఎస్పీ అండగా ఉంటుందని తెలిపారు.

## విద్యుత్ సమస్య పరిష్కరించాలి బిఎస్ఈకి బిజెపి నాయకుల వినతి



**నారాయణపేటజిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** నారాయణపేట మండలంలోని భైరంకొండ, జిలాల్పూర్, ఎక్లాస్పూర్ గ్రామాల్లో గత 6 నెలల నుంచి ఏర్పడిన విద్యుత్ సరఫరా సమస్య పరిష్కరించాలని బుధవారం జిల్లా విద్యుత్ అధికారి ఎస్ఈ నికలిసి బిజెపి నాయకులు వినతి పత్రం సమర్పించారు. వెంటనే సమస్య పరిష్కరించాలని, అదేవిధంగా గతప్రభుత్వంలో అప్పటి ఎమ్మెల్యే ప్రారంభించిన సబ్ స్టేషన్ పనులు వెంటనే ప్రారంభించి కరెంటు సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు సాయిబన్న, రామకృష్ణ, శివప్ప, గ్రామ నాయకులుప్రహ్లాద్,భీమేశ్,పికిలి బీంశప్ప, చంద్రప్ప, కిష్టప్ప, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల బంద్ విజయవంతం




**మాగనూర్ మేజర్‌న్యూస్:** డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని ప్రైవేట్, ప్రభుత్వ విద్య సంస్థలు బంద్ విజయవంతంగా చేపట్టారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ ,ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ ప్రజా పాలనలో 93 మంది గురుకుల విద్యార్థులు మరణించిన వారి కుటుంబాలకు పరామర్శించకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటై 18 నెలలు కావస్తున్నా ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని నియమించకుండా, విద్యారంగం సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తుందని వారు మండిపడ్డారు. 8వేల 600 కోట్లు ఫీజు రీయింబర్స్మెంట్ ఉంటే ఒక రూపాయ కూడా విడుదల చేయలేదని విమర్శించారు. కాస్మోటిక్, మెస్, ఛార్జీలు పెంచే, విద్యార్థులకు ఉచిత బస్సు పాసు ఇవ్వాలన్నారు. ప్రభుత్వం వేంటనే స్పందించి విద్యాపరమైన సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ మండల నాయకులు అంబ్రేస్ , రమేష్,సూర్య పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో పురోగతి సాధించాలి

**- సీజనల్ వ్యాధులపై పటిష్ట చర్యలు చేపట్టాలి, లివన మహోత్సవం 100% లక్ష్యాలను పూర్తి చేయాలి**

**- జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవ సహాయం**



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో స్పష్టమైన పురోగతి కనిపించేలా క్షేత్ర స్థాయిలో చిత్తశుద్ధితో కృషి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవ సహాయం ఎంపీడీవోలను అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లు, వన మహోత్సవం, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, సీజనల్ వ్యాధులు, అంశాలపై అదనపు కలెక్టర్ బుధవారం సాయంత్రం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఎంపీడీఓలు, ఎంపీవోలు,మండల వైద్యాధికారులు, గృహనిర్మాణ శాఖ ఈఈలు,మిషన్ భగీరథ ఈఈ లతో సమీక్ష నిర్వహించారు. ఒక్కో మండలం వారీగా పై అంశాల అమలు, సాధించిన ప్రగతి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల విషయంలో అలసత్వ వైఖరితో వ్యవహరిస్తున్న ఎంపీడీఓ లపై అదనపు కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. క్రమం తప్పకుండా సమీక్ష నిర్వహిస్తూ, నిర్దేశిత లక్ష్యాల సాధన కోసం స్పష్టమైన దిశానిర్దేశం చేస్తున్నప్పటికీ, ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని నిలదీశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పనుల అంశాలపై రూల్స్ కు విరుద్ధంగా వ్యవహరించిన నలుగురు పంచాయతీ కార్యదర్శులను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ విధుల నుండి సస్పెన్షన్ చేసినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఎంపీడీవోలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతి సాధించేలా క్షేత్రస్థాయిలో పర్యటించాలని ప్రతి నిర్మాణ పని వివరాలను పక్కగా స్వీకరించాలని, ప్రభుత్వ నియమ నిబంధనలు ఉల్లంఘిస్తూ, నిర్లక్ష్యం వహిస్తే ఎంపీడీవోలపై సైతం చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఈ తరహా వైఖరిని ఎంతమాత్రం ఉపేక్షించబోమని, ఇళ్ల నిర్మాణాలలో స్పష్టమైన పురోగతి సాధించాల్సిందేనని స్పష్టం చేశారు. అన్ని గ్రామ పంచాయతీలలో లబ్దిదారుల వివరాలను రెండు రోజుల్లోగా ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ పోర్టల్ లో ఆన్లైన్ లో నమోదు చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలని, వారికి ఉచిత ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇళ్ల నిర్మాణాలకు సుముఖంగా లేని లబ్దిదారుల నుండి లిఖిత పూర్వకంగా లేఖలు తీసుకోవాలని, వారి స్థానంలో అర్హులైన వారిని లబ్ధిదారులుగా ఎంపిక చేసేందుకు జాబితా రూపొందించాలని సూచించారు. ప్రభుత్వం జారీ చేసిన నూతన మార్గదర్శకాలను పాటిస్తూ, అర్హులైన వారికి 15 రోజుల్లోపు డబుల్ బెడ్ రూం ఇళ్లను కేటాయించేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ దేవ సహాయం ఆదేశించారు. కాగా, వన మహోత్సవం కార్యక్రమాన్ని నూటికి నూరు శాతం విజయవంతం చేసేలా ప్రతి ఒక్కరు చొరవ చూపాలని కోరారు. వర్షాల కోసం ఎదురు చూడకుండా నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్థానిక ప్రజాప్రతినిధులను, విద్యార్థులను, అన్ని వర్గాల ప్రజలను భాగస్వామ్యం చేయాలన్నారు. ఇదిలా ఉండగా, ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగానే కట్టుదిట్టమైన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ, అన్ని నివాస ప్రాంతాలలో ఫాగింగ్ చేయించాలని అన్నారు. ఎక్కడ కూడా డెంగ్యూ, మలేరియా, విషజ్వరాలు వంటివి ప్రబలకుండా దోమల నియంత్రణ చర్యలను విస్తృతం చేయాలని, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలలో అవగాహన పెంపొందించాలని సూచించారు. గ్రామాల్లో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. మంచి నీటి ట్యాంకుల శుభ్రత పాటించడం, నీటి ట్యాంకు సామర్థ్యాన్ని బట్టి బ్లీచింగ్ పౌడర్ కలిపి నీటి సరఫరాను కొనసాగించాలని సూచించారు. జిల్లాలో విష జ్వరాలు ప్రబలకుండా గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు అందుకు అవసరమైన మందులతో తగిన జాగ్రత్తలు పాటించేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఆయా సంబంధించిన శాఖల అధికారులు మాట్లాడి నిర్వహించిన కార్యక్రమాలపై సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో గోపాల్ నాయక్, డిఎంహెచ్వో స్వరాజ్యలక్ష్మి , హౌసింగ్ పీడీ సంగప్ప, డిపిఓ శ్రీరాములు, మిషన్ భగీరథ ఈఈలు విజయశ్రీ, సుధాకర్ సింగ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అడ్మిషన్స్ సంఖ్యను పెంచాలి....

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి....**



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఎన్రోల్మెంట్ పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం పెబ్బేరు మండలంలోని అయ్యవారిపల్లె గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ హైస్కూల్ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఎన్రోల్మెంట్ పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు. ఈ ఏడాదికి వచ్చే ఏడాదికి విద్యార్థుల ఎన్రోల్మెంట్ పెరగాలే కానీ తగ్గకూడదని సూచించారు. పాఠశాలలో నిర్వహిస్తున్న ఏఐ ద్వారా కంప్యూటర్ ఆధారిత విద్యార్థులకు చదువు నేర్పించడం కోసం ఏర్పాటు చేసిన తరగతి గదిని సందర్శించారు. విద్యార్థులు ఏఐ ద్వారా చదువు నేర్చుకుంటున్న విధానాన్ని పరిశీలించారు. విద్యార్థులకు ఒక్కొక్కరికి ప్రత్యేకంగా లాగిన్ ఐడీలు ఇచ్చి తరగతులు నిర్వహించాలన్నారు. ఇంటర్నెట్, కంప్యూటర్లు సరిపడినన్ని ఏర్పాటు చేసి ఉంచుకోవాలని సూచించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్.. పలు ప్రశ్నలు సంధించి వారిలో గణిత సామర్థ్యాలను తెలుసుకున్నారు. గణితశాస్త్రంలో మెలుకువలు నేర్చుకొని పట్టు సాధించాలని విద్యార్థులకు కలెక్టర్ సూచించారు. అనంతరం పలు గణిత ప్రశ్నలకు సమాధానాలు చెప్పిన విద్యార్థులకు నోటు పుస్తకాలను బహూకరించారు. పాఠశాల ప్రాంగణంలో మన ఊరు మనబడి కింద నిర్మాణం కి నోచుకుని సిద్ధంగా ఉన్న డైనింగ్ హాల్ను వెంటనే ఓపెన్ చేయించి వినియోగంలోకి తీసుకురావాలని ఎంఈఓ, ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. తహసిల్దార్ మురళి, ఎంఈఓ జయరాములు, మహానంది, ఉపాధ్యాయులు, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి: టీఎస్ యుటిఎఫ్



**గండీడ్ మేజర్ న్యూస్:** ఉద్యోగ,ఉపాధ్యాయ, విద్యారంగ పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం టీఎస్ యుటిఎఫ్ గండీడ్ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆఫీసర్ యాసిన్ కు మెమోరండం సమర్పించడమైనది. మండల అధ్యక్షులు గంట శ్రీనివాస్, మరియు ప్రధాన కార్యదర్శి పగిడ్యాల్ బోరు కృష్ణయ్య మాట్లాడుతూ అన్ని క్యాడర్ల బదిలీలు పదోన్నతులు షెడ్యూల్ తక్షణమే విడుదల చేయాలి గెజిటెడ్ హెడ్మాస్టర్ స్కూల్ అసిస్టెంట్ ప్రైమరీ హెడ్మాస్టర్ ఖాళీలను పదోన్నతుల ద్వారా భర్తీ చెయ్యాలి జీవో నెంబర్ 25ను సవరించాలి ప్రతి పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలి 40 మంది విద్యార్థులున్న ప్రాథమిక పాఠశాలలో తరగతికొక టీచర్ ఉండాలి ఉన్నత పాఠశాల సబ్జెక్టు వర్కులోడుకు అనుగుణంగా టీచర్ పోస్టులు కేటాయించాలి అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి రిటైర్డ్ అయిన ఉపాధ్యాయుల పెన్షన్ బెనిఫిట్స్ విడుదల చేయాలి సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ ను పునరుద్ధరించాలి సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాల జీతాన్ని వెంటనే చెల్లించాలి సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులను బేసిక్ పే అమలు చేయాలి మోడల్ స్కూల్స్ గురుకుల సిబ్బందికి 010 ద్వారా వేతనాలు చెల్లించాలి జీవో 317 కారణంగా స్థానికతను కోల్పోయిన ఉపాధ్యాయులను వారి స్థానిక జిల్లాలకు బదిలీ చేయాలి గురుకుల పాఠశాలలో టైం టేబుల్ శాస్త్రీయంగా సవరించి విద్యార్థులు ఉపాధ్యాయులకు అనుకూలంగా మార్పు చేయాలి పైన పేర్కొన్న డిమాండ్లన్నీ కూడా పరిష్కారం చేయాలని అని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టి.ఎస్.యు.టి.ఎఫ్ మండల అధ్యక్షులు గంట శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, సీనియర్ నాయకులు లావుడ్యా సేవియా,మండల ఉపాధ్యక్షులు అంకిల్ల గోవిందు, కోశాధికారి కె.వెంకటయ్య, తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ

**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని కేజీబీవీ, కళాశాలలో వివిధ సబ్జెక్టులను బోధించుటకు అతిథి ఆధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ టీ.స్వాతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఏ, ఎమ్మెస్సీ, బీఈడీ విద్యార్హత కలిగిన మహిళా అభ్యర్థులు దరఖాస్తులను నారాయణపేట కేజీవీబీలో ఈనెల 24నుంచి 25వ తేదీ వరకు అందించాలని ప్రిన్సిపల్ తెలిపారు. పూర్తి వివరాలకు 6301780349 సంప్రదించాలన్నారు. నారాయణపేట జిల్లా కు చెందిన స్థానికత కలిగి ఉన్న అభ్యర్థులు మాత్రమే పోస్టులకు అర్హులని పేర్కొన్నారు.

## రైతులకు ఎరువులు, యూరియా కొరత లేకుండా సరఫరా చేయాలి



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎరువులు, యూరియా డిమాండ్ కు తగినంత సరఫరా చేయాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఏవో జయసుధ గారికి వినపతి పత్రం ఇవ్వడం జరిగింది కార్యక్రమంలో టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు బి నరసింహ కొండ నర్సింలు గోవిందు, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వివిధ కోర్సుల వారిగా అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఈ నారాయణ గౌడ్ ప్రకటనలో తెలిపారు. ఈనెల 25వ సాయంత్రం నాలుగు గంటల వరకు కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. ఇతర వివరాలకు కళాశాలల సంప్రదించాలని సూచించారు.

## చౌటపల్లిలో ఘనంగా పోచమ్మ బోనాలు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని చౌటపల్లి గ్రామంలో బుధవారం పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు గ్రామస్తులు అధిక సంఖ్యలో అమ్మవారి ఆలయం దగ్గరికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి బోనంను సమర్పించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,గ్రామ నాయకులు,యువకులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు బెంచీలు ఇచ్చిన మాజీ ఉప సర్పంచ్




**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్ :** తమ గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు మంచి సదుపాయాలు కల్పించాలనే సదుద్దేశ్యంతో ప్రభుత్వ పాఠశాలకు బెంచీలు ఇచ్చి మంచి మనసు చాటుకున్న మాజీ ఉప సర్పంచ్. వివరాల్లోకి వెళ్తే జడ్చర్ల మండలంలోని చిన్నపల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ కొత్తపల్లి శ్రీకాంత్ రెడ్డి ఇటీవల గ్రామంలోని పాఠశాలకు వెళ్లినప్పుడు సరైన సదుపాయాలు లేక ఉపాధ్యాయులు, విద్యార్థులు ఇబ్బందులు పడుతుండటం చూసినట్లు పేర్కొన్నారు. పాఠశాల ఉపాధ్యులతో మాట్లాడి కొన్ని కుర్చీలు, బీరువా తో పాటు ఫర్నిచర్ కూడా తన సొంత డబ్బులతో ఇచ్చినట్లు తెలిపాడు. బుధవారం పాఠశాల సిబ్బంది మాజీ ఉప సర్పంచ్ తల్లికి శాలువాతో ఘనంగా సన్మానించారు. వారికి కృతజ్ఞతలు తెలుపుతూ గ్రామంలో ఇంకా ఎవరైనా ముందుకు వచ్చి విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పాము కాటుకు గురైన మహిళ

**ఊట్కూరు మేజర్ న్యూస్ :** ఓ మహిళ పాముకాటుకు గురైన సంఘటన ఊట్కూరు మండల పరిధిలోని ముగ్ధంపూర్ గ్రామంలో బుధవారం ఉదయం చోటుచేసుకుంది. రుక్కమ్మెల జయమ్మ(46) పొలం పనులు చేస్తుండగా పాముకాటుకు గురైంది. వెంటనే కుటుంబసభ్యులు మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా అక్కడ వైద్యులు ప్రథమ చికిత్స అందించి మెరుగైన చికిత్స కోసం నారాయణపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## కేరళ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కామ్రేడ్ అచ్యుతానందన్ కి సంతాప కార్యక్రమం



**కోడేరు,మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో కేరళ రాష్ట్ర మాజీ సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ఆరుసార్లు ఎమ్మెల్యేగా రెండుసార్లు పార్లమెంటు మెంబర్ గా ఎన్నికైనటువంటి మహాయోధుడు కాకలు తీరిన కమ్యూనిస్టు యోధుడు అమరజీవి కామ్రేడ్ అచ్యుతానందన్ కి విప్లవ జోహార్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కోడేరు మండల కార్యదర్శి కామ్రేడ్ పి రవి, సిపిఎం మండల కమిటీ సభ్యులు కే వెంకటయ్య, సీనియర్ నాయకులు ఎస్ నరసింహ, వీ లక్ష్మయ్య, మాజీ ఉపసర్పంచ్ కే లక్ష్మయ్య, డివైఎఫ్ఐ నాయకులు వీ రవి, ఎస్ఎఫ్ఐ నాయకులు వి రాజేష్, సిపిఎం నాయకులు పి నాగేంద్రం, ఆర్టీసీ కండక్టర్ ఎండి ఖాజా, స్థానిక సిపిఎం నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నవాబుపేట కేజీబీవీలో స్పాట్ అడ్మిషన్లు..



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని కేజీబీవీ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ గ్రూప్లో అడ్మిషన్ పొందాలనుకునే విద్యార్థులు కేజీబీవీని సంప్రదించాలని ప్రిన్సిపల్ మాధవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొత్తం 40 సీట్లకు గాను 30 మంది మాత్రమే అడ్మిషన్ తీసుకున్నారని,మిగతా 10సీట్లు ఖాళీగా ఉన్నాయని,అర్హత ఆసక్తి గల విద్యార్థులు ఈనెల 25వ,తేదీలోగా అడ్మిషన్ పొందవచ్చు ఆమె తెలిపారు.

## ఒకే రోజు పట్టణం లో 3 డెంగ్యూ కేసులు నమోదు



**జడ్చర్ల అర్బన్ మేజర్ న్యూస్ :** జడ్చర్ల పట్టణం 3 డెంగ్యూ కేసులు నమోదు అయినట్లు జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ భాస్కర్ తెలిపారు. బుధవారం పట్టణంలోని జవహర్ నగర్, సంజీవయ్య కాలనీ,కృష్ణ రెడ్డి నగర్ కాలనీలలో కేసులు నమోదు అయినట్లు పేర్కొన్నారు. ఈ మూడు ప్రాంతాల లో ఫీవర్ సర్వే, యాంటీ లార్వల్ ఆపరేషన్స్ లో భాగంగా టెమిఫోస్ స్ప్రేయింగ్, యాంటీ మాస్కిటో ఆపరేషన్స్ లో భాగంగా పైరేథ్రం స్ప్రేయింగ్ చేస్తున్నట్లు తెలిపారు. అదే విధం గా ఈ ప్రాంతాలలో ప్రజల కు డెంగ్యూ వ్యాధి నివారణ గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ వైద్యాధికారి డా.మను ప్రియ, సూపర్వైజర్ సలోమి, సానిటరీ ఇన్స్పెక్టర్ నరేష్,మెడికల్ మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చికురు చెట్టు తండాలో ఇద్దరు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల బేస్మెంట్ బిల్లులు మంజూరు...

### ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు.....



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పామిరెడ్డిపల్లి చీకటి చెట్టు తండా గ్రామపంచాయతీ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకున్న ఇద్దరు లబ్ధిదారులకు బేస్మెంట్ లెవెల్ బిల్లు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు మంజూరు అయింది. ఈ మేరకు లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు జమ చేశారు. ఈ సందర్భంగా బేస్మెంట్ బిల్లులు అందుకున్న వత్యవత్ నారి. మూడవ సునీత. తండ మాజీ సర్పంచ్ రాధాకృష్ణ నాయక్ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

## ఉపాధ్యాయ ఉద్యోగుల పెండింగ్ సమస్యలు పరిష్కరించండి



**మాగనూర్ మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయ, ఉద్యోగుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని తహశీల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల ,ఉద్యోగులు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఓ పి ఎస్ పునరుద్ధరించాలన్నారు. అదేవిధంగా అన్ని క్యాడర్ల ఉపాధ్యాయుల బదిలీలు ప్రమోషన్ల షెడ్యూల్ ను వెంటనే ప్రకటించి 5571 పిఎస్ హెచ్ఎం పోస్టులను మంజూరు చేయాలన్ని డిమాండ్ చేశారు. కొత్తగా ఏర్పడిన జిల్లాలకు డిఇఓ పోస్టులను మంజూరు చేయాలని పిఆర్సి నివేదికను తెప్పించుకొని వెంటనే ఉద్యోగులకు పిఆర్సి ఇవ్వాలని రిటైర్డ్ అయిన ఉద్యోగులకు పెండింగ్ పిల్లలను వెంటనే చెల్లించాలని 317 జీవో ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులకు వెంటనే వాళ్ళ సొంత జిల్లాలకు సర్దుబాటు చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి, జిల్లా కార్యదర్శి రాజేష్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు శంకర్, డిటిఎఫ్ మండల అధ్యక్షురాలు స్పందన, ఉపాధ్యాయులు బాబు రెడ్డి, రామకృష్ణ చారి ప్రాణేశాచారి శ్రీనివాసులు ,వెంకట్ రాములు, దుబ్బన్న ఉపాధ్యాయు నీలు, విజయలక్ష్మి, కళావతి, అనిత , రమా, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి ప్రజలు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలి. - జిల్లా ఎస్పీ జానకి

**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్ :** గత రెండు మూడు రోజులుగా జిల్లాలో వర్షాలు విస్తారంగా కురుస్తుండడంతో వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని ప్రజలు ఎవరు కూడా అటు వైపు వెళ్లకుండా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ జానకి జడ్చర్ల పోలీసులకు ఆదేశాలు జారీచేశారు. బుధవారం మండలంలో ప్రవహిస్తున్న దుందుంభి వాగును స్థానిక సి ఐ కమలాకర్ తో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాలు పడుతున్న సందర్భంగా వాగుల ప్రవాహం పెరిగిందని, అలాగే గ్రామాల్లో చెరువుల లో నీటి మట్టం పెరుగుతుందని ప్రజలు ఎవరు కూడా కొద్ది రోజులు అటువైపు వెళ్లకుండా ఉండాలని సూచించారు. నది ప్రవాహం ఉన్న గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ముఖ్యంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల జిల్లా ఉన్నతాధికారుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, ఎస్పీ తదితర అధికారులు వర్షాకాలం ప్రమాదాల పై ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించడంతో ఉన్నతాదికారులు పర్యటనలు చేస్తున్నట్లు సమాచారం.

## వ్యవసాయ శాఖలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోండి : కలెక్టర్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లాలో ఔట్ శోర్సింగ్ పద్ధతిలో వ్యవసాయ విస్తీర్ణాధికారి ఉద్యోగానికి దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఒక ప్రకటనలు తెలిపారు. నియమనిభందనలు కలిగిన వారు దరఖాస్తు చేసుకొనుటకు అర్హులు అని తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారులు ఏ.ఈ. ఒ 13 – పోస్టులకు బి.ఎస్సీ(ఏజీ) 05 పోస్టులు – బిసి బి–1, ఎస్టీ (జి)–1, ఓసి(జి)–1, ఎస్సీ (జి–గ్రూప్ %××%) 1, ఓపెన్ జనరల్ (ఇడబ్ల్యుఎస్)–1, అగ్రికల్చర్ ఇంజనీరింగ్ (1 పోస్టులు) – బిసి ఏ–1, డిప్లొమా ఇన్ అగ్రికల్చర్. (07 పోస్టులు)ఎస్టీ మహిళ –1, ఒసి మహిళ–1, బిసి బి–1, ఓపెన్ జెన్ (ఈ డబ్లు ఎస్) –1, ఓపెన్ ఓసి (ఎక్స్–సర్వీస్‌మెన్) –1, ఓసీ మహిళ –1, బిసి డి–1. జీతము 22750 ప్రకారం ఇవ్వబడుననీ తెలిపారు. విద్యార్హతలు గ్రాడ్యుయేట్ ఇన్ అగ్రికల్చర్ / డిప్లమా ఇన్ అగ్రికల్చర్ / డిప్లమా ఇన్ అగిఇంజనీరింగ్ పైన తెలిపిన పోస్టులకు గరిష్ట వయో పరిమితి తేది 24.07.2025 నాటికి18 సంవత్సరముల నుండి 34 సంవత్సరముల లోపు వయసు ఉండవలెనని సూచించారు. ఎస్సీ,ఎస్టీ,బిసి అభ్యర్థులకు 5 సంవత్సరములు, మాజీ సర్వీస్ మెన్ కు 3 సంవత్సర వికలాంగులకు 10 సంవత్సరములు వయోపరిమితి సడలింపులు ఉందని తెలిపారు. నియామకాలు రోస్టర్ పద్ధతి, మెరిట్ ఆధారంగా ఎంపిక చేయబడుననీ తెలిపారు. నారా యణపేట జిల్లా స్థానిక అభ్యర్థులకు మాత్రమే ఇవ్వబడుననీ, స్థానికత స్టడీ సర్టిఫికెట్ ఆధారముగా నిర్దారించబడుననీ ఈ నియామకము పూర్తిగా ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన ఎంపిక చేయబడును పై నియామకములు ఎప్పుడైనను ఎట్టి కారణము చూపకుండ తొలగించబడుననీ తెలిపారు. దరఖాస్తులను ఈ నెల 30లోగా జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంలో, అన్నీ పని దినాములలో ఉదయము 10.00 గంటల నుండి సాయంత్రము 5.00 గంటల వరకు దరఖాస్తులు చేసుకొవాలన్నారు

సూర్య
www.suryaa.com
గురువారం
24 జులై 2025

## సహకార సంఘాన్ని ఆకస్మిక తనిఖీ జిల్లా కలెక్టర్



**మల్దకల్ మెజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంను బుధవారం జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. యం సంతోష్ మాట్లాడుతూ రైతులకు ఎరువులను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. పంట విస్తీర్ణం బట్టి ఎరువులు రైతులకు అందజేయాలన్నారు. యూరియా సప్లై రైతులకు ఎన్ని బస్తాలు ఇస్తున్నారు. ఎలా ఇస్తున్నారు ఈ పాస్ ద్వారానే ఖచ్చితంగా ఎంట్రీ చేసి ఇవ్వాలని అన్నారు. ఎమ్మార్పీ రేట్లకే అమ్మాలని అధికారులకు ఆదేశించారు. రైతులకు యూరియా ఇతర కాంప్లెక్స్ ఎరువుల కొరత లేకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి, డి ఎ ఓ సక్రియ నాయక్, ఏ డి ఏ సంగీత లక్ష్మి, డి సి ఓ జి శ్రీనివాసులు, ఏవో రాజశేఖర్, సీఈఓ కిరణ్ అసిస్టెంట్ రిజిస్టర్ మహేష్, ఏఈఓ కిషోర్, రాహుల్ రైతులు తదితరు పాల్గొన్నారు.

## అతిథి  అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం




**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని హిందూపూర్ గ్రామ సమీపంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో  అతిథి ఉపాధ్యాయ అధ్యాపకుల పోస్టుల భర్తీకి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రత్యేక అధికారి శాలిని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కృష్ణ కస్తూర్బా గాంధీ బాలికల కళాశాలలో బోటనీ బోధించేందుకు బి.ఎడ్ సంబంధింత సబ్జెక్టులో పీజీ, పాఠశాల  స్థాయిలో తెలుగు, బోధించేందుకు ఎంఏ, తెలుగు, బి.ఎడ్. అదేవిధంగా  పీఈటి , బిపిఈడి  అర్హత గల  జిల్లా స్థానికత కలిగి ఉన్న మహిళల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు కస్తూర్బా గాంధీ పాఠశాలలో జూలై 26 వరకు  దరఖాస్తులను అందించాలని స్పెషల్ ఆఫీసర్ పేర్కొన్నారు.

## శివ యాదవ్ ను పరామర్శించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి.....



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి  యువసేన సభ్యులు మనిగిల్ల శివ యాదవ్ ఇటీవల ఎమ్మెల్యే మెగా రెడ్డి పర్యటనలు భాగంగా కాలుజారి కిందపడ్డాడు అరికాలు పాదం దగ్గర చిన్న గా ఫ్యాక్చర్ కావడంతో ఇంటి దగ్గరే చికిత్స తీసుకుంటున్నాడు బుధవారం ఎమ్మెల్యే తుడి మేగా రెడ్డి మనిగిల్ల గ్రామంలోని శివ యాదవ్ ఇంటికి వెళ్లి పరామర్శించారు ఎమ్మెల్యే వెంట నాయకులు సాయి చరణ్ రెడ్డి రఘు ప్రసాద్ రామచంద్రయ్య గౌడ్ కుమ్మరి రాఘవేంద్ర మాజీ ఎంపిటిసి నరసింహారెడ్డి తదితరులు ఉన్నారు.

## అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**ధన్వాడ మేజర్ న్యూస్ :** స్థానిక  ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తులు చేసుకోవచ్చని ప్రిన్సిపల్ డాక్టర్ , మెర్సీ వసంత బుధవారం ఒక ప్రకటన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాల ఉన్నత విద్య సంచాలకుల ఆదేశానుసారం ఈ క్రింద తెలిపిన అతిథి అధ్యాపకుల పోస్టులకు కు దరఖాస్తులు చేసుకోవచ్చని అన్నారు.  ఆంగ్లము- 1 తెలుగు- 1 అర్థశాస్త్రం- 1 చరిత్ర-1 రాజనీతి శాస్త్రం- 1 వాణిజ్య శాస్త్రం - 2 కంప్యూటర్ సైన్స్- 1 వృక్షశాస్త్రం- 1 రసాయన శాస్త్రం-1 జంతు శాస్త్రం- 1 గణిత శాస్త్రం-1 భౌతిక శాస్త్రం-1పోస్టులకు దరఖాస్తులు చేసుకోవచ్చని ప్రిన్సిపల్ తెలిపారు. దరఖాస్తు చేసుకొనుటకు చివరి తేదీ ఈ నెల 26 తేదీ సాయంత్రం నాలుగు గంటల లోపు నేరుగా ధన్వాడ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దరఖాస్తులను అందజేయాలని వారు కోరారు . దరఖాస్తు చేసుకోవడానికి ఈ క్రింది తెలిపిన అర్హతలు ఉండవలెను అన్నారు. అర్హతలు పీజీ లో 55% ఉండవలెను. ఎస్సీ ఎస్టీలకు %ూ+%లో 50% ఉండవలెను. నెట్/స్లెట్/పీహెచ్డీ అర్హతలు  కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. డిగ్రీ కళాశాలల పరిధిలో పనిచేసినటువంటి వారు ఉంటే సర్వీస్ సర్టిఫికెట్  దరఖాస్తు తో పాటు జతపరిస్తే వారికి కూడా ప్రాధన్యత ఉంటుందన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేయండి

**- స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి  బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబెర్ బండల వెంకట రాములు**



**ధరూర్ మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి  డి.కే.స్నిగ్ధ రెడ్డి సూచన మేరకు బీజేపీ ధరూర్ మండల అధ్యక్షులు తిమ్మా రెడ్డి ఆధర్యం లో మండల స్థాయి స్థానిక స%శీ%స్థల ఎన్నికల కార్యశాల నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా  బండల వెంకట రాములు హాజరు అయ్యారు వారు మాట్లాడుతూ  రాబోయే ఎంపీటీసీ,  జడ్పీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని  తెలియజేశారు.కేంద్ర ప్రభుత్వ పథకాలు  ప్రజలకు తెలియచేయాలి. నరేంద్ర మోడీ ప్రభుత్వ  తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి లక్షల కోట్ల రూపాయలు ఇచ్చింది తెలియచేయ్యాలి. ఉజ్వల యోజన కింద 12 లక్షల మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిందని తెలియచేయ్యాలి ప్రతినెల ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున రెండు కోట్ల పేదలకు ఉచిత బియ్యం కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని తెలియచేయ్యాలి. 31 లక్షల రైతులకు ఏటా రూపాయలు 6000 చొప్పున కిసాన్ సామాన్ నిధి కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని తెలియచేయ్యాలి. ఎంఎస్పి కి ధాన్యం పత్తి సేకరణ రూపాయలు 3 లక్షల కోట్లు కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని తెలియచేయ్యాలి. స్వచ్ఛభారత్ కింద 31 లక్షల మరుగుదొడ్ల నిర్మాణం తెలంగాణ నుంచి 4 వందే భరత్ రైలు కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని తెలియచేయ్యాలి కొత్తగా 3000 కిలోమీటర్ల జాతీయ రహదారులు 13000 కి మీ మీటర్ల గ్రామీణ రహదారులు కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని తెలియచేయ్యాలి. ప్రతి ఒక్కరు సంగటితమై పార్టీ విజయానికి కృషి చెయ్యాలని, బూత్ స్థాయి లో పార్టీని బలోపేతం చెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు రాజేష్ అయ్యా , మాజీ జిల్లా ఉపాధ్యక్షులు కిష్టన్న , సీనియర్ నాయకులు శేఖర్ రెడ్డి,వేమా రెడ్డి,రఘు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ధన్వాడ మండలంలో విద్యార్థి సంఘాలు చేపట్టిన బంధు విజయవంతం. పిడిఎస్ యు



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండలంలో విద్యార్థి సంఘాలు చేపట్టిన బంధు విజయవంతం అన్ని (పి.డి.ఎస్. యు) మండల అధ్యక్షుడు బి.మహేష్ అన్నారు. వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా బందు లో భాగంగా ధన్వాడ మండలంలో బంధు విజయవంతంగా పాటించడం జరిగింది. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు మండల అధ్యక్షుడు మహేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం పాటించాలని, విద్యార్థులకు సమయానికి అన్ని గ్రామాలకు బస్సులు నడిపించాలని, మండల కేంద్రంలో డిగ్రీ కళాశాలకు నూతన భవనాన్ని ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేయాలని అనేక డిమాండ్లతో ధన్వాడ మండలలో విద్య సంస్థలో బంధు విజయవంతంగా జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ధన్వాడ మండలం పి డి ఎస్ యు ప్రధాన కార్యదర్శి పరశురామ్, పి డి ఎస్ యు మాజీ మండల్ నాయకులు టి. తిరుమలేష్ , జి గణేష్ మండల్ నాయకులు రమేష్, నరసింహ, నరేష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో సప్తాహ భజనలు



**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ స్వయంభు లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అఖండ జ్యోతి సప్తహ భజన కార్యక్రమం ఐదవ రోజు బుధవారంవారం కొనసాగుతున్నది. వర్షాలు సకాలంలో కురిసి పాడిపంటలు బాగా పండాలని ప్రతి సంవత్సరం ఆషాడంలో  చివరన ప్రారంభమై శ్రావణమాసంలో ఈ సప్తహ భజన కార్యక్రమం జరుగుతుంది.శ్రీ గిరీశాచల యోగీశ్వర భజన కళాకారుల సమితి అధ్యక్షుడు ప్రసాద్ చారి,ప్రముఖ హార్మోనిస్టు పచ్చర్ల రాఘవేంద్ర చారి ఆధ్వర్యంలో జరుగుతున్నాయి.మల్దకల్ భజన మండలి,భక్తాదులు,భక్తి పాటలతో భజన జరుగుతుంది.ఈ కార్యక్రమంలో ఆలయ వంశీయులు పట్వారి ప్రహ్లాద రావు,ఈవో సత్య చంద్రారెడ్డి, అరవింద రావు,చంద్రశేఖర రావు,అర్చకులు,వాల్మీకి పూజారులు ,ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కీర్తిశేషులు  మల్దకల్ తిమ్మన్న కుమారుడు గిరీష్ కోడలు నిత్య వారి భార్య లక్ష్మి హరిహర దావణగెర జిల్లా  కర్ణాటక ఆధ్వర్యంలో 5వ రోజు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పట్వారి అరవిందరావు,మంగలి మల్దకల్, మంగలి సవరన్న, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రెవెన్యూ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో దేవరకద్ర లో సంయుక్త తనిఖీలు



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు .జిల్లా కలెక్టర్. ప్రత్యేక ఆదేశాల మేరకు ఈరోజు దేవరకద్ర, అడ్డాకుల మండలాల పరిధిలోగల పెట్రోల్ బంకులను ప్రత్యేక తనికి నిర్వహించడం జరిగింది. అని దేవరకద్ర అగ్రికల్చర్ ఏవో రాజేంద్ర అగర్వాల్. తెలిపారు. .ఈ సందర్భంగా ముఖ్యంగా ప్రభుత్వంకు.వ్యవసాయానికి వాడాల్సినటువంటి యూరియాను ఇతర పరిశ్రమ అవసరాలకు..వాడుతున్నారన్న ఫిర్యాదు నేపథ్యంలో. జిల్లా కలెక్టర్ .రెవిన్యూ మరియు పోలీసు వ్యవసాయ శాఖ అధికారులకు తనిఖీలు నిర్వహించాల్సిందిగా ఆదేశించిన నేపథ్యంలో ఈరోజు దేవరకద్ర, అడ్డాకుల మండలాల పరిధిలోగల పెట్రోల్ బంకులను సందర్శించడం జరిగింది ఈ సంఘటన లో ఎలాంటి వ్యవసాయ సంబంధ యూరియా వాడటం లేదని తనిఖీల్లో గుర్తించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ శ్రీ కృష్ణయ్య .మరియు కాన్స్టేబుల్ సుభాష్ . సహాయ వ్యవసాయ సంచాలకులు మాధవి లత .ఏ. ఓ. రాజేందర్ అగర్వాల్ .పాల్గొన్నారు ఈ సందర్భంగా అందరూ మాట్లాడుతూ వ్యవసాయ అవసరాల నిమిత్తం మాత్రమే యూరియాను వాడుకోవాలని ఎవరైనా బ్లాక్ మార్కెటింగ్ గాని పరిశ్రమల అవసరాలకు వాడినట్టయితే  చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆదేశించడం జరిగింది.

సూర్య
www.suryaa.com



## మాదాసి కురువ అధ్యక్షులు అంజప్పకు సన్మానం



**ఊట్కూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఓబులాపురం గ్రామానికి చెందిన కుర్వ అంజప్ప మక్తల్ నియోజవర్గ మాదాసి కుర్వ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిశారు అంజప్పకు మంత్రి శాలువాతో సన్మానించారు అనంతరం మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ బీసీ వర్గానికి చెందిన మాదాసి కురువ సంగం అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి, కుర్వ ఆశప్ప, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్త మెరుగైన వైద్య చికిత్సల కోసం ఎల్ఒసి అందజేసిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి నియోజకవర్గం ఖిల్లా ఘనపురం మండలం మల్కిమియన్పల్లి గ్రామం,వసురాం తండా కు చెందిన పాత్లవత్ మన్యా నాయక్ మెరుగైన వైద్య చికిత్సలు చేయించుకునేందుకు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి రూ. లక్ష ఇరవై వేలు విలువగల ఎల్ఒసి నీ బుధవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఇటీవల అనారోగ్యాన్ని గురైన ఆయన కుటుంబం మెరుగైన వైద్య సేవలు పొందేందుకు ఆర్థిక పరిస్థితి సరిగా లేదని వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి నీ ఎల్ఒసి మంజూరు చేయాలని కోరగా అందుకు సానుకూలంగా స్పందించిన ఆయన ప్రభుత్వం తరఫున 1లక్షా 20 వేల రూపాయల విలువగల ఎల్ఒసి నీ మంజూరు చేయించి బాధిత కుటుంబ సభ్యులకి అందజేశారు. తమ వైద్య సేవ కోసం ఎల్ఓసి మంజూరు చేయించిన ఎమ్మెల్యే కి బాధ్యత కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల నాయకులు సాయి చరణ్ రెడ్డి, మూడవత్ రవి నాయక్, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వేతనాలు చెల్లించాలంటూ ఎంపీడీఓకు వినతిపత్రం



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** తెలంగాణ పంచాయతీ రాజ్ శాఖలో విధులు నిర్వహిస్తున్న ఈ పంచాయతీ ఆపరేటర్లు గత 3నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలంటూ బుధవారం ఎంపీడీఓ జయరాం నాయక్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 4సంవత్సరాలుగా నెలసరి వేతనంగా రూ. 22,750 పొందుతున్నామని,గత సంవత్సరం నవంబర్ నెల నుంచి ప్రభుత్వం నెలసరి వేతనం తగ్గించి రూ. 19,500మాత్రమే చెల్లిస్తుందని,ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా వేతనాన్ని గ్రీన్ ఛానల్ ద్వారా నెలసరి వేతనం రూ. 22,750లను చెల్లించాలని,గత ఏప్రిల్,మే,జూన్ నెలల పెండింగ్ వేతనాలతో పాటు,గత నవంబర్ నెల నుండి తగ్గించిన రూ. 3250 కూడా చెల్లించాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని వారు కోరారు.

## అతిథి అధ్యాపకులకు ఆహ్వానం

**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండల కేంద్రంలోని కేజీబీవీ ధన్వాడలో అతిథి అధ్యాపకుల భర్తీ కోసం అర్హులైన వారి నుంచి పీజీసీర్ టి తెలుగు , పీజీసీర్ టి బోటనీ సబ్జెక్టుల కై దరకస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్పెషల్ ఆఫీసర్ గంగమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన వారు 24.07.2025 (గురువారం) నుండి 26.07.2025 (శనివారం) సాయంత్రం 4 గంటలలోపు కేజీబీవీ ధన్వాడలో దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగడమే ప్రభుత్వ లక్ష్యం.

### - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.





**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మహిళలు ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొట్టమొదట ప్రారంభించిన మహాలక్ష్మి పథకంలో రెండు వందల కోట్ల మంది మహిళలు రాష్ట్రవ్యాప్తంగా ప్రయాణం చేసినందుకు గాను బుధవారం కల్వకుర్తి పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో డిపో మేనేజర్ సుభాషిని ఆధ్వర్యంలో విజయోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్యే చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు, ఈ సందర్భంగా మహిళను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈరోజు వరకు రాష్ట్రవ్యాప్తంగా 18 నెలల ప్రజా పాలనలో 200 కోట్ల మంది మహిళలు మహాలక్ష్మి పథకం కింద ఉచితంగా బస్సు ప్రయాణం చేశారని ఎమ్మెల్యే పేర్కొన్నారు, మహిళల ఉచిత ప్రయాణం కోసం ప్రతి నెల ఆర్టీసీకి 330 కోట్లు ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు, ఇప్పటివరకు దాదాపు 6700 కోట్లు ఆర్టీసీకి రాష్ట్ర ప్రభుత్వము చెల్లించిందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు, డిసెంబర్ 9, 2023న మహాలక్ష్మి పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదటగా ప్రారంభించారని దిగ్విజయంగా కొనసాగుతుందన్నారు,మహిళలు బాగుంటేనే కుటుంబం, రాష్ట్రం బాగుంటదనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళ సంక్షేమం కోసం పెద్దపీట వేశారన్నారు, దేశంలోనే ఎక్కడలేని విధంగా సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్నాయని పేర్కొన్నారు, మహిళలకు, మహిళా సంఘాలకు తక్కువ వడ్డీతో బ్యాంకుల్లో రుణాలను ఇచ్చేందుకు ప్రభుత్వము ప్రోత్సహిస్తుందని తెలిపారు, ఆర్టీసీ బస్సులు గానీ, పెట్రోలు బంకులు గాని ప్రభుత్వము మహిళలకు అందిస్తూ వారి అభివృద్ధికి బంగారు బాటలు వేస్తుందన్నారు, మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆర్టీసీ బస్సులకు నెలకు 67 వేల 763 రూపాయలు ఆర్టీసీ చెల్లిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు, గతంలో ఆర్టీసీ నష్టాల్లో ఉండేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఆర్టీసీ లాభాల్లో దూసుకుపోతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు, మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే తెలిపారు, వారి అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు, ఈ పథకాన్ని దిగ్విజయంగా అమలు చేయడంలో భాగస్వాములైన ఆర్టీసీ కార్మికులు, సిబ్బంది, యాజమాన్యానికి ప్రత్యేకధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ప్రజల సౌకర్యార్థం మారుమూల గ్రామాలకు బస్సులను నడపాలని డిపో మేనేజర్ కు ఎమ్మెల్యే సూచించారు, విద్యార్థులకు ఇబ్బంది లేకుండా బస్సు సౌకర్యం కల్పించాలని డిపో మేనేజర్ కు వివరించారు, ప్రజల కోసమే ప్రభుత్వము కోట్లు ఖర్చు చేస్తుందని గుర్తు చేశారు, విద్యార్థులు చదువుకుంటేనే కుటుంబం బాగుపడుతుందని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బస్సు సౌకర్యం కల్పించాలని డిపో మేనేజర్ కు సూచించారు, విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించడంలో ఇబ్బందులకు గురి చేస్తున్నారని అసిస్టెంట్ మేనేజర్ పై ఫిర్యాదులు వచ్చాయని పద్ధతి మార్చుకోవాలని ఎమ్మెల్యే హెచ్చరించారు, విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా సమయపాలన తో బస్సులు నడపాలని సూచించారు, అదేవిధంగా అమ్మ ఆదర్శ పాఠశాలకు మహిళలకే ప్రభుత్వం అప్పజెప్పిందని పర్యవేక్షణ చేయాలని సూచించారు, మహిళలు అన్ని రంగాల్లో ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు, అనంతరం డిపో మేనేజర్ సుభాషిని మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం కింద మహిళలు రోజుకు 50 వేల మంది ప్రయాణం చేస్తున్నారని డిపో మేనేజర్ సుభాషిని తెలిపారు, గతంలో పదివేల మంది ప్రయాణం చేసేవారని గుర్తు చేశారు, అదేవిధంగా ప్రయాణికులు మాట్లాడుతూ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ప్రవేశపెట్టడంపై హర్షం వ్యక్తం చేశారు, లక్షల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేసుకుంటున్నామని నెలకు వేల రూపాయలు మిగులుతున్నాయన్నారు, ఇంత మంచి కార్యక్రమాన్ని ప్రారంభించి దిగ్విజయంగా సాగుతూ ఉండడంతో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, ఎంతోమంది మహిళలు తన స్వయం శక్తితో ఇది ఎందుకు ఇంతగానో ఉపయోగపడుతుందన్నారు, అదేవిధంగా మహాలక్ష్మి పథకం ఉపయోగంపై విద్యార్థులకు క్విజ్ పోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించిన ఆయా పాఠశాలల విద్యార్థులకు బహుమతులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు, అదేవిధంగా మహిళా సంఘాల సభ్యులకు, మహిళలకు బహుమతులు అందజేశారు, అనంతరం డిపో మేనేజర్ సుభాషిని శాలువతో ఎమ్మెల్యేను సత్కరించారు, ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్, నాయకులు ఆనంద్ కుమార్, అశోక్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, భూపతిరెడ్డి, జిల్లెల్ల రాములు, సురేందర్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, రమ కాంత్ రెడ్డి, రేష్మా బేగం, వెంకటయ్య గౌడ్, మక్బూల్, రాహుల్, గోరేటి శ్రీను, అసిస్టెంట్ డిపో మేనేజర్ శ్వేత, ఆర్టీసీ సిబ్బంది, మహిళలు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## సీడ్స్, ఫెర్టిలైజర్ షాపులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

### - నకిలీ విత్తనాలు,పురుగు మందులు అమ్మితే కఠిన చర్యలు : జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**చిన్నంబావి మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా చిన్నంబావి మండలంలోని సీడ్స్, ఫెర్టిలైజర్ షాపులను బుధవారం జిల్లా కలెక్టర్, మండల వ్యవసాయ అధికారి సంయుక్తంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీడ్స్, ఫెర్టిలైజర్ షాపులలో స్టాక్ రిజిస్టర్, డెలివరీ రిజిస్టర్, బిల్ బుక్, తదితర రికార్డ్స్ తనిఖీ చేశారు. షాప్ లలో సీడ్స్, ఫర్టిలైజర్ పరిశీలించి నకిలీ విత్తనాలు, కాలం చెల్లిన విత్తనాలు, కాలం చెల్లిన పురుగుమందుల పై ఆరా తీశారు. రైతులు వ్యవసాయ అధికారులు సూచించిన విత్తనాలు కొనుగోలు చేయాలని,ఏ షాపులో కొన్న తప్పకుండా బిల్ తీసుకోవాలని, సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ... నకిలీ విత్తనాలు, నకిలీ పురుగు మందులు ఎవరైనా అమ్మిన వెంటనే సమాచారం అందించాలని అన్నారు. తనిఖీల్లో భాగంగా సీడ్స్, ఫెర్టిలైజర్ షాపులకు సంబంధిత కంపెనీ ఇచ్చే ప్రిన్సిపుల్ సర్టిఫికెట్లను పరిశీలించారు. షాప్ యజమానులు కాలం చెల్లిన ఎరువులు, విత్తనాలు, నాసిరకం పురుగుమందులను అమ్మినట్లయితే చట్టరీత్య చర్యలు తీసుకొనబడుతుందని,పీడీ యాక్ట్ కేసులు నమోదవుతాయని అన్నారు. నిబంధన మేరకే విక్రయాలు నిర్వహించాలి అన్నారు.

## స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించాలి

### - సాధన కమిటీ నియోజకవర్గ అధ్యక్షులు దేవేందర్ వినతి



**లింగాల మేజర్ న్యూస్:** వికలాంగులకు రాబోయే స్థానిక సంస్థల్లో ఛత్తీస్ ఘడ్, రాజస్థాన్, తమిళనాడు రాష్ట్రాల్లో మాదిరిగా ప్రాతినిధ్యం కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అచ్చంపేట నియోజకవర్గ సాధన కమిటీ అధ్యక్షుడు దేవేందర్ డిమాండ్ చేశారు. వికలాంగులకు స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం కల్పించాలని కోరుతూ సాధన కమిటీ బృందం తాసిల్దార్, మండల పరిషత్ కార్యాలయాలలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలు, మండల పరిషత్తులు,జిల్లాపరిషత్తులలో నామినేటెడ్ సభ్యులుగా వికలాంగులను నియమించాలని విజ్ఞప్తి చేశారు. పాలన వ్యవస్థలో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా వికలాంగుల అభివృద్ధికి అవసరమైన సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు అవుతాయని అన్నారు. వికలాంగులు స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం పొందితే రాజీవ్ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు, వికలాంగుల పెన్షన్లు, తదితర పథకాలు కోటా ప్రకారం పూర్తిస్థాయిలో వికలాంగులకు అందుతాయని అన్నారు. వికలాంగులు ప్రత్యక్షంగా పాలన వ్యవస్థలో భాగస్వాములు కావడం వల్ల తమ సమస్యలను అధికారులకు స్పష్టంగా తెలియజేయగలరని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం అవుతున్నందున తక్షణమే నిర్ణయం తీసుకొని స్థానిక సంస్థల్లో నామినేటెడ్ ద్వారా వికలాంగులను నియమించే విధంగా రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట నియోజకవర్గ సాధన కమిటీ అధ్యక్షుడు అవంచ దేవేందర్, లింగాల మండల అధ్యక్షుడు జబ్బార్, కోశాధికారి రాసమల్ల హుస్సేన్, ఉపాధ్యక్షులు చందూలాల్, రాజు,చంద్రయ్య, లక్ష్మణ్, దేవేందర్, భగవంతు, తదితర దివ్యాంగ నాయకులు పాల్గొన్నారు.

# జిల్లాలో నలుగురు పంచాయతీ కార్యదర్శుల పై సస్పెన్షన్ వేటు

**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లాలో తెలంగాణ ప్రభుత్వం నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ళను నిర్మాణాలలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న నల్గురు పంచాయతీ కార్యదర్శులను సస్పెండ్ చేస్తు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు సస్పెన్షన్ వేటు పడినవారు నాగర్‌కర్నూల్‌జిల్లాలోని బల్మూరు మండలంలోని పోలిశెట్టిపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి యం.బాలరాజు,బిజ్నపల్లి మండలంలోని గంగారం గ్రామపంచాయతీ కార్యదర్శి టి.నరేందర్ రెడ్డి,బిజ్నపల్లి మండలం లోని అల్లీపూర్ గ్రామ పంచాయితీ సెక్రటరీ జి.రజిని ఊర్కోండ మండలం లోని గుడిగాని పల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి దండు రామచంద్ర య్యలను జిల్లా కలెక్టర్ సస్పెన్షన్ చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

# రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి: ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



**గండీడ్ మేజర్ న్యూస్:** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు ఉత్పత్తిదారుల సంస్థలు సభ్యత్వం తీసుకొని రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం గండీడ్ మండల కేంద్రంలోని రైతు వేదికలో సహకార సంఘం ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రైతు ఉత్పత్తిదారుల సంస్థ సభ్యత్వ అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు రైతు ఉత్పత్తిదారుల సంస్థ సభ్యత్వం చేసుకొని సంఘం ద్వారా వ్యాపారాలు చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ,డిసిఒ శంకరాచారి, టైటాస్ పాల్, ఏడిఏ రాంపాల్,ఏవో నరేందర్, పిఎసిఎస్ గండీడ్ నోడల్ అధికారి వీరభద్రయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, పీసీసీ సభ్యులు నరసింహా రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సునీత, పుల్లారెడ్డి,ప్రభాకర్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్లు కమతం మమత, వెంకటయ్య, దశరథ్ గౌడ్,చంద్రయ్య,బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# డిటిఓ కార్యాలయంలో ఇకనుండి ఏజెంట్లతో పనిలేదు

**- హెల్ప్ డెస్క్‌తో ప్రజలకు మరిన్ని సేవలు**

**- జిల్లా రవాణా శాఖ అధికారి బి మానస**






**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వాహనాల రిజిస్ట్రేషన్ లైసెన్స్ నిమిత్తంగా ఆర్టీవో కార్యాలయానికి వచ్చేవారు ఇంకా పై ఏజెంట్లను ఆశ్రయించాల్సిన అవసరం లేదని జిల్లా రవాణా శాఖ అధికారిని డిటిఓ బి మానస స్పష్టం చేశారు కార్యాలయం పరిధిలో ఎలాంటి మధ్యవార్తలు లేరని వినియోగదారులు నేరుగా స్లాట్ బుక్ చేసుకొని హాజరైతే అన్ని సేవలు సమర్థవంతంగా అందుబాటులో ఉంటాయని తెలిపారు ప్రజల అవగాహన పెంచేందుకు సరైన సమాచారం కార్యాలయానికి వచ్చే వారికి సరైన సమాచారం అందించేందుకు ప్రత్యేక హెల్ప్ డేస్క్ ఏర్పాటు చేసినట్లు వివరించారు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఒక హోంగార్డు హెల్ప్ డెస్క్ వద్ద ఉండి సందేహాలు నివృత్తి చేస్తారని తెలిపారు కార్యాల గేటు వద్ద వినియోగదారుల పత్రాలను తనిఖీచేసి కేవలం వారి నుంచి లోపలికి అనుమతి కల్పించే విధంగా చర్యలు చేపట్టినట్టు చెప్పారు ఆర్.టి.ఓ కార్యాలయం పరిధిలో మధ్యవర్తులను పూర్తిగా అడ్డుకట్ట వేశామని ప్రజలు ఇకపై మోసపోవద్దని హెచ్చరించారు ప్రతి వ్యక్తి స్వయంగా తన పని పూర్తి చేసుకునేలా వ్యవస్థను తీర్చిదిద్దామని వ్యవస్థను పరదర్శకంగా తీర్చిదిద్దామన్నారు ప్రజలకు అవసరమైన సమాచారం నేరుగా హెల్ప్ డెస్క్ ద్వారా పొందినట్లయితే ఏ రకమైన ఇబ్బందులు లేకుండా పని పూర్తి చేస్తామన్నారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా రవాణా శాఖ అధికారిని బి మనస తెలిపారు.

## వైద్య ఆసుపత్రులు, డయాగ్నొస్టిక్ సెంటర్లు

# నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మెడికల్ రిజిస్ట్రేషన్ అథారిటీ జిల్లాస్థాయి సమావేశం నిర్వహించారు. వనపర్తి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 8 కొత్త ఆసుపత్రులు, 5 రెన్యువల్, కొత్తగా ఒక ఆయుష్, ఒక డెంటల్, 2 దయాగ్నస్టిక్ వెరసి 17 దరఖాస్తులు కమిటి ముందుకు వచ్చాయి. జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. శ్రీనివాస్ రెడ్డి, స్వచ్ఛంద సంస్థ నుండి చిన్నమ్మ థామస్ తో కూడిన కమిటీ సభ్యులు దరఖాస్తులను క్షుణ్ణంగా స్రూటినీ చేసి నిబంధనలకు అనుగుణంగా ఉన్న వాటిని అనుమతి మంజూరు చేశారు. వైద్య ఆసుపత్రికి, డెంటల్, దయాగ్నొస్టిక్ సెంటర్లలో తగిన సి.సి. టివి కెమెరాలు, పార్కింగ్, బయో వెస్ట్ మేనేజ్మెంట్ అగ్రిమెంట్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అనుమతి, అగ్ని మాపక నియంత్రికలతో పాటు ప్రాపర్టీ ట్యాక్స్ ఖచ్చితంగా ఉండాలని ఆదేశించారు. ఆసుపత్రి నుంచి వెలువడే బయో వెస్టేజ్ ను ఎక్కడంటే అక్కడ పడేయకుండా బయో వెస్టేజ్ మేనేజ్మెంట్ వారికే ఇచ్చి నాశనం చేయించాలని ఆదేశించారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో అవసరం లేకున్న సి.సెక్షన్ చేయవద్దని హెచ్చరించారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం, నిబంధనలకు విరుద్ధంగా అబార్షన్లు వంటివి చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. జిల్లాలో ఎక్కడైనా లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నట్లు తెలిస్తే 8897924875 నెంబరుకు ఫోన్ చేయాలని అట్టి పోస్టర్ ను ఆవిష్కరించారు. జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ ప్రతి వైద్య ఆసుపత్రి ఆవరణలో, లోపల అవసరమైన చోట సి.సి కెమెరాలు తప్పకుండా పెట్టీ నిర్వహించాలని, అదేవిధంగా తగిన పార్కింగ్ స్థలం ఉండేవిధంగా చూసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, జిల్లా వైద్య అధికారి డా. శ్రీనివాస్, జిల్లా ఉప వైద్య అధికారి డా. శ్రీనివాస్, చిన్నమ్మ థామస్, దరఖాస్తులు చేసుకున్న ఆసుపత్రుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రతి గ్రామాల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలి

**- ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికులుగా పనిచేయాలి**

**- అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**



**చారకొండ, మేజర్‌న్యూస్:** రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రతి మండలంలో గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జమ్మి కింది బాల్ రాం గౌడ్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, జడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాసింగ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ ముఖ్య నాయకులను ఉద్దేశించి మాట్లాడారు. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో పేదలకు పలు సంక్షేమ పథకాలు, గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేయడం జరిగిందని అన్నారు. 14 ఏళ్ల తర్వాత పేదలకు కొత్త రేషన్ కార్డులు ఇస్తున్న ఘనత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి దక్కిందని అన్నారు. మహిళలకు రాష్ట్రంలో ఉచిత బస్సు ప్రయాణం కల్పించి మహిళల సంక్షేమానికి పెద్ద పీట వేయడం జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు జీర్ణించుకోలేక పోతున్నాయని దుయ్యబట్టారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి తప్ప మరో పార్టీకి మనుగడలేదని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి హాయంలో చారగొండ మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ జిల్లా గురువయ్య గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్ గౌడ్, డీసీసీ ఉపాధ్యక్షుడు జగన్, డిసిసి ప్రధాన కార్యదర్శి మహేందర్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి జైపాల్, మాజీ జెడ్పిటిసి భీముని నాయక్, మాజీ ఎంపిటిసిలు గ్యార లక్ష్మణ్, నరసింహారెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ జగన్మోహన్ మండల వర్కింగ్ ప్రెసిడెంటులు పానుగంటి అంజయ్య, అనిశెట్టి నాగేంద్ర, మండల యూత్ ప్రెసిడెంట్ గణేష్ గౌడ్, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు గోరటి శివ, శ్రీపతి రావు, కేశముని శంకర్ గౌడ్, గుండె శివ గౌడ్, కుకుడాల శ్రీనివాసులు, గజ్జ కొండల్ గౌడ్, సహదేవ్, సందీప్ రెడ్డి, కళ్ళు సురేందర్ రెడ్డి, కందికంటి శ్రీనయ్య గౌడ్ రమేష్ రెడ్డి, సత్తార్, వెంకట్ రెడ్డి, దశరథం, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు పెద్దాపురం జగన్, కొండల్, ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన కలెక్టరేట్ నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** నారాయణపేట జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద రూ.55 కోట్ల నిధులతో కొనసాగుతున్న నూతన కలెక్టరేట్ భవన సముదాయ నిర్మాణ పనులను బుధవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. ఇప్పటి దాకా జరిగిన నిర్మాణ పనుల గురించి ఆర్అండ్‌బి అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని ఆమె సూచించారు. భవన సముదాయ నిర్మాణ పనులతో పాటు బయట రోడ్లు, ఇతర పనులు వెంటనే ప్రారంభించాలన్నారు. ఈ ఏడాది చివరి వరకు పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రివైజ్డ్ ప్రతిపాదనలు ఉంటే పంపించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ అధికారులు వెంకటరమణ, డీఈశరత్ చంద్రారెడ్డి, ఏ ఈ అభిలాష్ పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక

సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన

విద్యావంతులకు, విలేకరులకు

వనపర్తి జిల్లా :

పాన్‌గల్, పెబ్బేరు, ఖిల్లఘణపురం, కొత్తకోట, వీపనగండ్ల, వనపర్తి క్రైమ్, ఆత్మకూర్, ఏదుల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు

సంప్రదించాల్సిన నెంబరు

9948271112